సాక్షి ప్రకాశం

బుధవారం । 3 । ఏప్రిల్ । 2024



అట్టుంటది మేడంతోని..

వైపాలెం నియోజకవర్గ ఎన్నికల అధికారి శ్రీలేఖ వ్యవహార శైలిపై విమర్శలు వెల్లువెత్తు తున్నాయి. టీడీపీ, బీజేపీ జెండాలు ఎగురుతున్నా, ఫ్లెక్సీలు ఉన్నా పట్టించుకోవడం లేదు. - IIలో..



యాదవుల పక్షపాతి జగనన్న

యాదవుల సంక్షేమానికి కృషి చేస్తూ యాదవుల పక్షపాతిగా సీఎం జగన్ ఉన్నారని వైపాలెం వైఎస్సార్ సీపీ అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. - IIలో..

గరిష్టం/కనిష్టం
37.5/26.6

వాతావరణం

ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది. పగటి ఉష్ణోగ్రతలు పెరుగుతాయి. ఉక్కపోతగా ఉంటుంది.

రంజాన్ వేళలు

బుధవారం - ఇఫ్తార్ : సా॥ 6.28

గురువారం - సహరీ : ఉ॥ 4.42



ఆమె పేరు ఇనకల్లు దేవమ్మ. బేస్తవారిపేట గ్రామంలోని అంబేడ్కర్‌కాలనీకి చెందిన ఈమె ఎనిమిదేళ్లుగా పక్షవాతంతో బాధపడుతోంది. ఆలనాపాలనా చూసుకునే భర్త ప్రకాశం రెండేళ్ల క్రితం మరణించాడు. వీరికి ముగ్గురు అమ్మాయిలు, ఒక అబ్బాయి. అందరికీ వివాహాలు అయ్యాయి. కుమారుడు వేరే రాష్ట్రంలో ఉంటున్నాడు. బంధువుల సంరక్షణలో దేవమ్మ కాలంగడుపుతోంది. కనీసం మంచం నుంచి కిందకు అడుగుపెట్టి పరిస్థితి లేదు. నెలనెలా వచ్చే పింఛన్ ఆమెకు కొండంత అండగా ఉంటోంది. ఇప్పుడు సచివాలయానికి కూడా వెళ్లలేని పరిస్థితిలో ఉంది. వలంటీర్ల సహకారంతో ప్రతి నెలా 1వ తేదీన ఇంటికి వచ్చి పింఛన్ అందజేసేవారు. టీడీపీ నీచ రాజకీయాలకు ఈమె ఇప్పుడు దిక్కుతోచని స్థితిలో ఉండిపోయింది.



మంచంపై ఉన్న ఆ వృద్ధురాలి పేరు ముటుకూరి గురవమ్మ. వయస్సు 92 సంవత్సరాలు. పుల్లలచెరువు ఎస్సీ పాలేనికి చెందిన ఆమె మంచంపైనే కాలకృత్యాలు తీర్చుకునేది. ఉన్న నలుగురు కుమారులు కూలిపనికి వెళ్తారు. వారు వేరుపడి వృద్ధురాలిని ప్రత్యేకంగా ఒక రేకుల షెడ్డులో ఉంచారు. ఆ అవ్వకు వచ్చే పింఛనే ఆధారం. ప్రతినెలా అవ్వా అంటూ పలకరిస్తూ వలంటీరు ఇచ్చే పింఛన్ కోసం ఒకటో తేదీ ఎప్పుడు వస్తుందా అని ఎదురుచూస్తూ ఉంటుంది. వలంటీర్ల ద్వారా పింఛన్ ఆపేయడంతో ఆ వృద్ధురాలికి తీరని కష్టం వచ్చిపడింది. కనీసం కర్రపట్టుకొని రెండు అడుగులు వేయలేని ఆమె సచివాలయం దాకా ఏ విధంగా వెళ్లాలన్న ఆలోచనతో రెండు రోజులుగా సతమతమవుతోంది. 'నాకు పింఛన్ ఇచ్చి ఆయుష్షు పెంచుతున్న జగన్ మనువడికి నాలాంటోళ్ల దీవెనలు ఉంటాయి. వలంటీర్ ద్వారా పింఛన్ ఆపు చేయించిన వారు నా దగ్గరకు వచ్చి ఇస్తారా. మా లాంటోళ్ల ఉసురు వాళ్లకు తగులుతుంది '' అంటూ ఆవేదన వ్యక్తం చేసింది.



ఈయన పేరు కటికల చిన్న యామయ్య, వయస్సు 76 సంవత్సరాలు. తర్లుపాడు మండలం గానుగపెంట ఎస్సీ కాలనీలో నివాసం ఉంటున్నాడు. ఈయన ఇద్దరు కుమారులు అనారోగ్యంతో మరణించారు. వృద్ధాప్యానికి తోడు పక్షవాతంతో ఒక కాలు, చేయి పడిపోయాయి. దీంతో జీవచ్ఛవంలా మంచంలోనే కాలం వెళ్లదీస్తున్నాడు. ప్రతి నెలా 1వ తేదీన వలంటీర్ ఇచ్చే రూ.3 వేల పింఛనే జీవనాధారం. వలంటీర్లు ఇక ఇంటికి వచ్చి పింఛను ఇవ్వరని భార్య తెలపడంతో తీవ్ర మనోవేదన చెందుతున్నాడు. కిలోమీటరు దూరంలో ఉన్న సచివాలయానికి మంచంపై నడవలేని స్థితిలో ఉన్న నేను ఎలా వెళ్లి పింఛను తెచ్చుకోవాలో అర్థంకావడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు

న్యూస్‌రీల్

ఎస్పీ పరమేశ్వర రెడ్డి బదిలీ



ఒంగోలు సబర్బన్: జిల్లా ఎస్పీగా పనిచేస్తున్న పీ.పరమేశ్వర రెడ్డి బదిలీ అయ్యారు. ఈ మేరకు కేంద్ర ఎన్నికల కమిషన్ నిర్ణయం తీసుకుంది. అందులో భాగంగా రాష్ట్ర ఎన్నికల అధికారి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఎస్పీ పీ.పరమేశ్వర రెడ్డి తిరుపతి నుంచి ఇక్కడకు బదిలీపై వచ్చి ఫిబ్రవరి 12, 2024న ఎస్పీగా బాధ్యతలు చేపట్టారు. సరిగ్గా ఎస్పీగా బాధ్యతలు చేపట్టి 50 రోజులైంది. రానున్న సాధారణ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని జిల్లాలో శాంతిభద్రతలపై ఆయన ప్రత్యేక దృష్టి సారించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణే లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా ముందస్తు చర్యలు చేపట్టారు. ఓటర్లకు స్వేచ్ఛాయుత వాతావరణం కల్పించేందుకు 887 మంది రౌడీ షీటర్లను బైండోవర్ చేసుకున్నారు. వారితో పాటు 426 మంది ఎలక్టోరల్ అఫెండర్లను కూడా బైండోవర్ చేసుకున్నారు. గ్రామాల్లో ఎన్నికలకు సంబంధించి మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ (ఎంసీసీ) గురించి అవగాహన కల్పించారు. ఇతర శాఖల అధికారులతో సమన్వయంగా సమావేశాలు నిర్వహిస్తూ గ్రామాల్లో ఎలాంటి గొడవలు, అల్లర్లకు తావులేకుండా ముందస్తు చర్యలు చేపపట్టారు. అయితే ఇప్పటి వరకు నూతన జిల్లా ఎస్పీగా ఎవరినీ నియమించలేదు.

కౌంటింగ్ కేంద్రాలు పటిష్టంగా ఏర్పాటు చేయాలి



స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ కేంద్రాల ముందస్తు ఏర్పాట్లును పరిశీలించిన కలెక్టర్, ఎస్పీలు

ఒంగోలు అర్బన్: సాధారణ ఎన్నికల నేపథ్యంలో స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ కేంద్రాలను పటిష్టంగా ఏర్పాటు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం రైజ్ ఇంజినీరింగ్ కాలేజీలో ఏర్పాటు చేయనున్న స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ కేంద్రాల ముందస్తు ఏర్పాట్లను ఎస్పీ పరమేశ్వరరెడ్డితో కలిసి కలెక్టర్ పరిశీలించారు. జిల్లాకు సంబంధించిన అన్నీ అసెంబ్లీ నియోజకవర్గాల కౌంటింగ్ ఒకే ఆవరణలో ఉన్నందున ఆయా నియోజకవర్గాల ఓట్ల కౌంటింగ్‌కు వేరు, వేరు సముదాయాల్లో చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించి తగు సూచనలు చేశారు. పోలింగ్ పూర్తయిన తర్వాత వచ్చే ఈవీఎం, ఇతర స్టాట్యూటరీ సామగ్రిని స్వీకరించేందుకు రిసెప్షన్ కేంద్రాల ఏర్పాట్లపై కలెక్టర్ పలు సూచనలు చేశారు. జిల్లాలోని అన్నీ నియోజకవర్గాలకు సంబంధించిన ఈవీఎంలు, ఇతర సామగ్రిని రైజ్ ఇంజినీరింగ్ కాలేజీలోని స్ట్రాంగ్ రూముల్లో భద్రపరుస్తారన్నారు. కౌంటింగ్ ప్రక్రియకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తగిన జాగ్రత్తలు వహించాలన్నారు. కలెక్టర్‌తో పాటు జేసీ గోపాలకృష్ణ, డీఆర్‌ఓ శ్రీలత ఉన్నారు.

పండుటాకులు, ఒంటరి మహిళలు, దివ్యాంగుల జీవితాలకు భరోసా కల్పిస్తూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ప్రతినెలా ఒకటో తేదీనే వారి ఇంటి వద్దకే వలంటీర్లను పంపించి పింఛన్ అందజేస్తోంది. ప్రభుత్వానికి, వలంటీర్లకు మంచిపేరు రావడాన్ని జీర్ణించుకోలేని పచ్చదండు రాజకీయ కుట్రలతో వలంటీర్ల సేవలకు అడ్డుతగిలింది. సంక్షేమం పేదల దరి చేరకుండా వ్యవస్థలను అడ్డుపెట్టుకుని వారి నోట్లో మట్టికొడుతోంది. మంచంలో కదలలేని స్థితిలో ఉన్న అభాగ్యులు కూడా మండుటెండలో కిలోమీటర్ల దూరం వెళ్లి గంటల తరబడి పడిగాపులు కాసి పింఛన్లు తెచ్చుకోవాల్సిన దుస్థితి కల్పించింది. ఈ ప్రభుత్వంలో మాకు మంచి జరిగిందంటూ చల్లని దీవెనలందించిన పండుటాకులపై చంద్రబాబు పగబట్టి మా ఉసురుపోసుకుంటున్నాడంటూ వృద్ధులు, దివ్యాంగులు మండిపడుతున్నారు.



ఆధారం అందకుండా..

- పింఛన్ల పంపిణీపై పచ్చదండు కపట నాటకాలు
- అవ్వాతాతలకు పింఛన్ రాకుండా చేయడంతో వెల్లువెత్తుతున్న ఆగ్రహావేశాలు
- మండిపోతున్న ఎండలకు బయటికి వెళ్లి పింఛన్ తెచ్చుకునేదెలాగంటూ వృద్ధుల ఆవేదన
- ఏం పోయేకాలం వచ్చిందో అంటూ చంద్రబాబుపై మండిపడుతున్న దివ్యాంగులు

సాక్షి ప్రతినిధి, ఒంగోలు: ''ఇప్పుడు జిల్లాలో ఎక్కడ కెళ్లినా ఇదే చర్చ... ఏ ఇంటికెళ్లి పలకరించినా అవ్వాతాతలు, అక్కా చెల్లెమ్మలు చంద్రబాబు తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చంద్రబాబు పింఛన్ రాకుండా చేశాడట కదా.. ఆయనకు ఏం పోయే కాలమొచ్చిందో.. చేతనైతే నేరుగా జగన్‌ను ఎదుర్కోవాలి కానీ ఇదేం పని. అయినా ఆయన ఏ రోజూ ఒక్క మంచి పనిచేయలేదు. పద్నాలుగేళ్లు ముఖ్యమంత్రిగా చేశానని గొప్పలు చెప్పుకోవడమే కానీ పేదలను ఏనాడూ పట్టించుకున్న పాపాన పోలేదని'' చెప్పుకుంటున్నారు. గత ఐదేళ్లుగా ప్రతి నెలా ఒకటో తేదిన పింఛన్ అందుకుంటున్న అవ్వాతాతలకు ఈ నెల పింఛన్ అందకుండా చేసిన పచ్చదండుపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రతి నెలా ఒకటో తేదినే వలంటీర్లు ఇంటి వద్దకు పింఛన్ డబ్బులు చేతికి ఇచ్చేవాళ్లు. ఇప్పుడు చంద్రబాబు చేసిన కుట్రలతో మళ్లీ పాత రోజులు వచ్చాయి. కర్ర చేతిలో లేకుండా అడుగు తీసి అడుగేయలేని అవ్వాతాతలు పింఛన్ కోసం 4, 5 కిలోమీటర్ల దూరం వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. వీరిలో పక్షవాతంతో మంచం పట్టిన వాళ్లున్నారు. కాలు చేయి పనిచేయక, నోటి నుంచి మాటలు సైతం రాని వాళ్లున్నారు. 90 శాతం అవయవాలు పనిచేయని దివ్యాంగులు ఉన్నారు. గడపదాటి బయటకు రాలేని ఒంటరి మహిళలు ఉన్నారు. చంద్రబాబు దుష్ట కూటమి వల్ల ఇప్పుడు వీరంతా ఇబ్బందుల్లో పడ్డారు. కన్నీరు పెట్టుకుంటూ శాపనార్థాలు పెడుతున్నారు.

ఇబ్బందుల్లో 2.95 లక్షల మంది పింఛన్‌దారులు..

జిల్లాలో 2,94,888 మంది లబ్ధిదారులు ప్రతినెలా పింఛన్లు తీసుకుంటారు. వీరిలో వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలతో పాటుగా మొత్తం 18 కేటగిరీలకు చెందిన వారికి ప్రభుత్వం రూ.3 వేల నుంచి రూ.10 వేల వరకు పింఛన్ అందజేస్తోంది. హెచ్‌ఐవీతో బాధపడుతున్న వారికి నేరుగా బ్యాంకులో డబ్బులు జమ చేస్తోంది. అవ్వాతాతల పింఛన్ల కోసం ప్రతి నెలా రూ.88.21 కోట్లను ప్రభుత్వం వెచ్చిస్తుంది. అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు ఇవ్వడం జరుగుతుంది. ఒకవేళ ఎవరికైనా రానివారుంటే వారికి సచివాలయాల ద్వారా వెంటనే పింఛన్ మంజూరు చేసేలా ఏర్పాటు చేసింది. ఇందుకోసం సచివాలయాల వ్యవస్థను ఏర్పాటు చేసి వలంటీర్లను సమకూర్చింది. జిల్లాలో 12,500 మంది వలంటీర్లు ప్రతి నెలా ఒకటో తేదీన తెలవారుజామునే అవ్వాతాతలకు ఇంటి తలుపుతట్టి మరీ పింఛన్లు అందజేస్తున్నారు. అవ్వాతాతల మొహాల్లో చిరునవ్వులు చూసి సహించలేని పచ్చమంద కడుపుమంటతో రగలిపోయింది. ఒకటో తేదీ వస్తే చాలు ఇంటింటికీ తిరిగి పింఛన్లు పంచే వలంటీర్లను చూసి వారిని ఇబ్బందులు పెట్టేందుకు నానా కుట్రలు చేయడం మొదలు పెట్టారు. ప్రతి నెలా ఇంటికి వచ్చే పింఛన్ డబ్బులు రాకపోవడంతో నిరుపేద అవ్వాతాతలు కన్నీరు పెట్టుకుంటుంటే , వలంటీర్లను పింఛన్లు పంపిణీ చేయకుండా అడ్డుకొన్న తెలుగుదేశం పార్టీ, జనసేన, బీజేపీ దుష్ట కూటమి నాయకులు సంబరాలు చేసుకోవడం పట్ల ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి.

నోటిఫికేషన్ విడుదలైనప్పటి నుంచే కుట్రలు మొదలు:

నిజానికి ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైనప్పటి నుంచే ఈ కుట్రలు మొదలయ్యాయి. కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ఈ నెల 16వ తేదీ తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలుగుదేశం ఆస్థాన పత్రిక ఈనాడు పింఛన్ల పంపిణీ గురించి ప్రశ్నించింది. పింఛన్ల పంపిణీ అనేది నిరంతర ప్రక్రియ అని, ఎప్పటిలాగే వలంటీర్లు పింఛన్లు పంపిణీ చేస్తారని కలెక్టర్ బదులిచ్చారు. అంటే ఒక వ్యూహం ప్రకారమే వలంటీర్లు పింఛన్లు పంపిణీ చేయకుండా తెలుగు దేశం పార్టీ అడ్డుకున్నారన్న విషయం స్పష్టమవుతోంది. కుట్రపూరితంగా వలంటీర్ల మీద ఎన్నికల సంఘానికి ఫిర్యాదులు చేశారు. పింఛన్లు పంపిణీ చేయకుండా వారిని అడ్డుకున్నారు. అయితే ఇప్పుడు కథ అడ్డం తిరిగింది. దుష్ట కూటమి ప్రయత్నాలపై జిల్లా వ్యాప్తంగా వ్యతిరేకత వెల్లువెత్తుతోంది.

చంద్రబాబు నాటి పరిస్థితులు వద్దు బాబోయ్...

వలంటీర్ల ద్వారా పింఛన్ పంపిణీ ఆగిపోవడంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. నాటి చంద్రబాబు పాలనలో పింఛన్ కోసం పడిన తిప్పలను గుర్తు చేసుకుంటున్నారు. పింఛన్ల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగడం, చెట్ల కింద పడిగాపులు కాయడం లాంటి చీకటి రోజులు మళ్లీ ఇప్పుడు దాపురించకుండా ఉండాలని కోరుకుంటున్నారు. పింఛన్ కోసం ఎండలో తిరగాల్సి వస్తుందేమో... క్యూలో నిలబడాల్సిన పరిస్థితి వస్తే ఏం చేయాలంటూ చర్చించుకుంటున్నారు. ఎలాంటి ఇబ్బంది పెట్టకుండా ఇంటి వద్దకు తెచ్చి పింఛన్లు ఇచ్చే వలంటీర్లను గుర్తు చేసుకుంటున్నారు. ఇలాంటి ఇబ్బందులు రాకుండా ఉండాలంటే ఈసారి కూడా జగనన్న కు ఓటేద్దామని చెప్పుకుంటున్నారు.

మాటమార్చి కపట నాటకాలు...

ఎప్పుడైతే అవ్వాతాతలకు పింఛన్లు పంపిణీ చేయకుండా తెలుగుదేశం పార్టీ అడ్డుకుందో క్షణాల్లోనే ఈ విషయం చాపకింద నీరులా జిల్లా మొత్తం వ్యాపించింది. ఈ నెల ఒకటో తేదీ పింఛన్లు తీసుకొని వలంటీర్లు ఇంటి వద్దకు రాకపోవడంతో అవ్వాతాతలు కూడా ఆరా తీశారు. చంద్రబాబు చేసిన కుట్ర తెలిసి శాపనార్థాలు పెడుతున్నారు. ఈ సెగ ఎన్నికల ప్రచారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ అభ్యర్థులకు తగిలింది. ఎన్నికల ప్రచారంలో ఎక్కడికి వెళ్లినా ప్రజలు ఈ విషయం గురించి నిలదీశారు. పండుటాకుల మీద ఈ నీచ రాజకీయాలేంటి అని కొందరు నేరుగా ముఖం మీదే అడిగేస్తున్నారు. దీంతో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు ప్రజలకు మొఖం చూపలేని పరిస్థితి నెలకొంది. ఈ పరిణామాలు చూసి బిత్తర పోయిన దుష్టకూటమి నాయకులు కపట నాటకాలకు తెరదీశారు. అవ్వాతాతల మీద ఎక్కడ లేని ప్రేమను ఒలకబోస్తూ వారికి వెంటనే పింఛన్లు పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలంటూ కలెక్టర్ సహా మండల స్థాయి అధికారులకు మొక్కుబడిగా వినతిపత్రాలు ఇచ్చారు. అంతేకాకుండా పింఛన్లు పంపిణీ చేసేందుకు ఖజానాలో డబ్బులు లేవంటూ అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మీద తప్పుడు ప్రచారం చేయడం మొదలెట్టారు. అయితే పచ్చదండు తీరును గమనిస్తున్న పింఛన్‌దారులు ఇప్పటి వరకు ప్రతినెలా ఠంఛనుగా పింఛన్ ఇచ్చేవారని..చంద్రబాబు కపట నాటకాలను నమ్మేది లేదంటూ తేల్చి చెబుతున్నారు.

మా ఉసురు చంద్రబాబుకు తగులుతుంది



ఈ ఐదేళ్లలో ప్రతి నెలా మా ఇంటి వద్దకే వచ్చి 1వ తేదీనే వలంటీర్ వచ్చి పింఛను ఇచ్చేవారు. టీడీపీ నాయకుల ఫిర్యాదులతో ఎన్నికల కమిషన్ వలంటీర్ల ద్వారా పింఛన్ల పంపిణీ చేయవద్దన్నారని తెలిసింది. అసలే ఎండాకాలం, సచివాలయాల వద్ద పడిగాపులు కాసి పింఛను తీసుకోవాలంటే ఎంత సమయం పడుతుందో తెలీదు. నాలాంటి వృద్ధులు గత ప్రభుత్వంలోలా గంటలకొద్దీ వేచి ఉండి పింఛను తీసుకునే పరిస్థితి వచ్చింది. వృద్ధుల పాపం చంద్రబాబుకు తగలక తప్పదు.

– పొట్టేండ్ల పుల్లయ్య (72), మార్కాపురం

వృద్ధులపై ఇంతటి కోపమెందుకు బాబూ..



వృద్ధులపైన టీడీపీ అధినేత చంద్రబాబుకు ఇంతటి కోపమెందుకు. వలంటీర్లు ప్రతినెలా 1వ తేదీ ఉదయం తలుపుతట్టి పింఛను అందించేవారు. మాకు ఏమైనా చిన్న సమస్య వచ్చినా మేమున్నామంటూ ఇంటివద్దకే వలంటీర్లు వచ్చేవారు. ఇప్పుడు టీడీపీ నాయకులు వలంటీర్లను అడ్డుకుని పింఛన్లు పంపిణీ చేయకుండా ఇబ్బంది పెడుతున్నారు. వలంటీర్లను అడ్డుకుంటే వీరికి ఒరిగేదెమిటో అర్థంకావడం లేదు.

– తుమ్మా దిబ్బయ్య (70), పూలసుబ్బయ్య కాలనీ, మార్కాపురం

పింఛన్ పంపిణీ అడ్డుకోవటం తగదు



ఇంటి దగ్గర నుంచి నడవలేని వృద్ధులకు నేరుగా పింఛన్ అందించేందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వలంటీర్లను నియమించి వారి ద్వారా ప్రతి నెలా ఠంఛన్‌గా 1వ తేదీన ఇంటికి వచ్చి నిద్రలేపి పింఛన్ ఇస్తున్నారు. అటువంటి వలంటీర్ వ్యవస్థపై చంద్రబాబు బురదజల్లడం మంచి పద్ధతి కాదు. ఏం పాపం చేశారని వృద్ధులను ఇబ్బందులపాలు చేస్తున్నారు. ఎన్నికల పేరు చెప్పి వలంటీర్లను దూరం చేసి మాలాంటి వాళ్ల ఉసురుపోసుకుంటున్నారు. వృద్ధుల పాపం చంద్రబాబుకు తప్పకుండా తగులుద్ది.

– చిరుగూరి రాజులు, గొట్లగట్టు

టీడీపీ దుర్మార్గమైన కుట్ర బట్టబయలు



పెళ్లూరులో ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే, మాజీమంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి

- మాజీమంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి

ఒంగోలు: పింఛన్ల పంపిణీపై తెలుగుదేశం పార్టీ దుర్మార్గమైన కుట్ర బట్టబయలైందని, నేడు జనం మొత్తం ఇదే చర్చించుకుంటున్నారని ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం రాత్రి స్థానిక 17వ డివిజన్‌లోని పెళ్లూరులో కుమారుడు బాలినేని ప్రణీత్‌రెడ్డితో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలినేని శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఒంగోలులో ఇళ్ల పట్టాలు ఇస్తుంటే కోర్టుకు వెళ్లారని, నేడు ముసలివాళ్లకు పెన్షన్ ఇస్తున్నా కోర్టుకు వెళ్లారని ముసలివాళ్లపై కూడా రాజకీయం చేయడానికి సిగ్గుండాలన్నారు. ఒక వైపు ఇంటింటికీ పెన్షన్ వద్దనేది వాళ్లే...జనంలో నిరసనలు రావడంతో ఇంటింటికీ పెన్షన్ ఇవ్వమంటూ కలెక్టర్, మండల స్థాయిలో అధికారులకు విజ్ఞప్తులు చేసేదీ వాళ్లే అంటూ విమర్శించారు. బాలినేని ప్రణీత్‌రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించేలా రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేయాలని కోరారు. కార్యక్రమంలో బాలినేని వెంట 17వ డివిజన్ కార్పొరేటర్ నాగం వెంకట శేషయ్య, డివిజన్ అధ్యక్షుడు నాగం వెంకట్రావు, స్థానిక నాయకులు పసుపులేటి వాసు, రావూరి ఆంజనేయులు, ఎస్.కృష్ణ, పి.నారాయణ, మోహన్, వేణు, జి.వెంకట్రావు, ప్రసాదు, రాఘవయ్య, శ్రీను, కిషోర్, బ్రహ్మయ్య, జగన్ యాదవ్, చావలి మనోజ్, సుంకర నాగేశ్వరరావు, బత్తుల వెంకటస్వామి, సన్నెబోయిన వేణు, నక్కా చందు, బక్కమంతుల సుబ్బు, పెరుగు వంశీ, పెరుగు కళ్యాణ్, నక్కా ఏలేశ్వరరావు, సన్నెబోయిన అశోక్, సాంబు కృష్ణమోహన్, సాంబు అంకయ్య, చెన్నంశెట్టి సుబ్బారావు నాయుడుతోపాటు వైఎస్సార్‌సీపీ నగర అధ్యక్షుడు కటారి శంకర్, సాంస్కృతిక విభాగం జోనల్ ఇన్‌ఛార్జి బొట్ల సుబ్బారావు, పార్టీ నాయకులు కటారి ప్రసాద్, కేతా లలిత నాంచారమ్మ, నక్కల లీలాకుమారి, జిల్లెళ్లమూడి రమాదేవి, రాజు, దాసరి కరుణాకర్, తిర్లిక శ్రీనివాసులు, పురిణి ప్రభావతి, గొర్రెపాటి శ్రీనివాసరావు, పల్లా అనూరాధ, మేరీ కుమారి, శివకుమార్, గుర్రం వెంకయ్య, రావూరి ఆంజనేయులు, భీమేష్, మారెడ్డి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

చంద్రబాబుకు ఓటుతో బుద్ధి చెబుదాం

- మంత్రి ఆదిమూలపు సురేష్

మర్రిపూడి: ఓటు అనే ఆయుధంతో ప్రతిపక్షనేత నారా చంద్రబాబు నాయుడుకు తగిన బుద్ధి చెబుదామని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. మండలంలోని వేమవరం, రావిళ్లవారిపాలెం, వెంకటకృష్ణాపురం, మర్రిపూడి గ్రామాల్లో మంగళవారం పల్లెపల్లెకు సురేష్ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వలంటీర్ల ద్వారా ప్రతి నెలా అవ్వా, తాత, వికలాంగులకు పింఛన్ అందిస్తుంటే అది ఓర్వలేక చంద్రబాబునాయుడు కుట్రలు పన్నుతున్నారన్నారు. టీడీపీ అనుబంధ సంస్థతో ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేయించి, ఇంటి వద్దకే పింఛన్లు రాకుండా అడ్డుకున్నారన్నారు. ఆంధ్ర ప్రజలు ఎప్పుడో జగన్ మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవడానికి సిద్ధమై ఉన్నారన్నారు. చంద్రబాబు స్వార్థ రాజకీయానికి ఒక నిండు ప్రాణం బలైందన్నారు. వారి ఉసురు చంద్రబాబుకు ఎల్లో మీడియాకి టీడీపీ అనుబంధ సంస్థలకు తగులుతుందని చెప్పారు. సచివాలయం వద్ద పింఛన్లు పంపిణీ చేసేటట్లు ఈసీ ఆదేశిస్తే పింఛన్‌దారులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా మంచి నీళ్లు, మజ్జిగ లాంటివి సరఫరా చేసేలా పార్టీ కార్యకర్తలతోపాటూ ఆ గ్రామ సర్పంచ్‌లకు ఆదేశాలు ఇచ్చామన్నారు. అనంతరం చేరెడ్డి పెద్దిరెడ్డి నివాసంలో కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. మర్రిపూడి తూర్పుబజారులో గొంటు వెంకటేశ్వరరెడ్డి భార్య సుబ్బులు అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబ సభ్యులను మంత్రి పరామర్శించారు. మంత్రి వెంట ఎంపీపీ వాకా వెంకటరెడ్డి, పార్టీ నాయకులు బోగసముద్రం భాస్కర్‌రెడ్డి, మాకినేని సుధారాణి వెంకట్రావు, దొద్దాల మల్లికార్జునరావు, పూనూరి సంజీవరెడ్డి, బోద రమణారెడ్డి, టీవీభాస్కర్ రెడ్డి, మాచేపల్లి నాగయ్య, ఇనుకొల్లు పిచ్చిరెడ్డి, ఇనుకొల్లు సుబ్బారెడ్డి, మొల్లల శివరామిరెడ్డి, సర్పంచ్ భాస్కర్, చేరెడ్డి పెద్దిరెడ్డి, చేరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, గొంటు శివారెడ్డి, ఎస్‌కే నాసర్‌వలి కే ఇజ్రాయిల్, గురిజాల యోబు, టీ రమేష్, కే సాల్మన్, అలికేపల్లి కోటేశ్వరరావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ఉన్నారు.



కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్న మంత్రి ఆదిమూలపు సురేష్

పథకాలను గుర్తు చేస్తూ..

అభివృద్ధికి భరోసానిస్తూ..



ఇంటింటి ప్రచారం చేస్తున్న మంత్రి మేరుగు నాగార్జున

- చీమకుర్తి పట్టణంలో ప్రచారంలో దూసుకుపోతున్న మంత్రి మేరుగు నాగార్జున

చీమకుర్తి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందాయా..? అంటూ ఆరా తీస్తూ.. పథకాలను లబ్ధిదారులకు గుర్తుచేస్తూ సంతనూతలపాడు ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని వైఎస్సార్ సీపీ అభ్యర్థి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి మేరుగు నాగార్జున ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. చీమకుర్తి పట్టణంలోని 15, 16 వార్డుల్లో మంగళవారం స్థానిక కౌన్సిలర్లు మాజీ మున్సిపల్ చైర్మన్ చల్లా అంకులు, ఆముదాలపల్లి ప్రమీల, మేకల సులోచన ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మేరుగు నాగార్జున మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. తనను గెలిపిస్తే నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని, స్థానిక ప్రజలకు అండగా ఉంటాననే భరోసా కల్పించారు. ప్రస్తుతం వస్తున్న సంక్షేమ పథకాలు రానున్న మరో ఐదేళ్ల పాటు అందాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రెండోసారి ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సీఎం వలన కలిగిన మేలు, ప్రయోజనాలను వచ్చే ఎన్నికల్లో గుర్తుపెట్టుకొని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. పార్టీ గుర్తుతో ఉన్న కరపత్రాలను అందిస్తూ ఓటర్లను ఆకట్టుకోవడంలో మంత్రి మేరుగు నాగార్జున చేస్తున్న ప్రచారం పార్టీ గెలుపుపై ధీమాను పెంచుతోందని నాయకులు, కార్యకర్తలు పేర్కొంటున్నారు. ఎన్నికల ప్రచారంలో మంత్రి వెంట పార్టీ పట్టణ కన్వీనర్ క్రిష్టిపాటి శేఖరరెడ్డి, కౌన్సిలర్లు పాటిబండ్ల గంగయ్య, గంగిరెడ్డి సుందర రామిరెడ్డి, తప్పెట బాబూరావు, ఎంపీటీసీ చిన్నపురెడ్డి వెంకటరెడ్డి, ఆముదాలపల్లి రామబ్రహ్మం, మొగిలిశెట్టి వెంకటేశ్వర్లు, పాలడుగు సుబ్బారావు, స్థానికులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

భూగర్భ జలాలు పెరిగేలా చర్యలు

- 'డ్వామా' సమీక్షలో కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్



డ్వామా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్ కుమార్

ఒంగోలు టౌన్: భూగర్భ నీటి మట్టం పెంచేలా వాటర్ షెడ్ బృందాలు క్షేత్రస్థాయి పరిస్థితిపై నివేదికలు ఇవ్వాలని కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. 2024–25 ఆర్థిక సంవత్సరంలో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం కింద చేపట్టవలసిన పనులపై మంగళవారం డ్వామా కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. గత సంవత్సరం చేపట్టిన ఉపాధి పనులను, కల్పించిన ఉపాధి దినాల గురించి ఆయన ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. నివేదికల ఆధారంగా జిల్లాలో భూగర్భ జలాలను పెంచేందుకు అవసరమైన పనులను చేపట్టాలని డ్వామా అధికారులకు సూచించారు. ఉపాధి పనులను చేయడంలోనూ, కూలీలను సమీకరించడంలోనూ విఫలమయ్యారంటూ మర్రిపూడి, దొనకొండ, పిసిపల్లి, హనుమంతునిపాడు మండలాలకు చెందిన ఏపిఓలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం 60 శాతం నీటి నిల్వ, భూగర్భ నీటిమట్టం పెరిగేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎండలు మండిపోతున్న నేపథ్యంలో ఉపాధి హామీ కూలీలకు ఇబ్బంది కలగకుండా తాగునీరు, నీడ కోసం షెడ్లు ఏర్పాటు చేయాలన్నారు. ఏపీఓలు కచ్చితంగా ఉపాధి హామీ పనులను రోజూ పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. కూలీలతో ఉదయం, సాయంత్రం వేళల్లో మాత్రమే పనులు చేయించాలని చెప్పారు. కేవలం పూడికతీత పనులే కాకుండా అమృత సరోవర్, పొలాల్లో ఇంకుడు గుంతలు, కాలువ గట్లపై మొక్కలు నాటడం, హార్టీకల్చర్ ప్లాంటేషన్, అవెన్యూ ప్లాంటేషన్ తదితర పనులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. 2023–24 ఆర్థిక సంవత్సరంలో లేబర్ బడ్జెట్ లక్ష్యంలో 97 శాతం సాధించినట్లు డ్వామా పీడీ అర్జున్‌రావు వివరించారు. సమావేశంలో విజిలెన్స్ ఆఫీసర్ రూన్సీ, అదనపు ప్రాజెక్టు డైరెక్టర్(వాటర్ షెడ్) వండర్‌మాన్, ఏఓ విజయలక్ష్మి, ఏపీడీలు, ఏపీఓలు, ఈసీలు పాల్గొన్నారు.

అట్లుంటది మరి.. మేడంతోని..!



టీడీపీ కార్యాలయానికి ఏర్పాటు చేసిన భారీ ఫ్లెక్సీ



మార్కాపురం రోడ్డులో బీజేపీ కార్యాయంపై ఫ్లెక్సీ



వైపాలెం బస్టాండ్‌లో జెండా పోల్‌పై టీడీపీ సింబల్

- వివాదాస్పదంగా యర్రగొండపాలెం ఆర్వో శ్రీలేఖ వ్యవహార శైలి
- వైఎస్సార్ సీపీ జెండాలు, పోస్టర్లు, బ్యానర్లు తొలగించడంలో అత్యుత్సాహం
- టీడీపీ కూటమి ఎన్నికల కోడ్ ఉల్లంఘనపై ఫిర్యాదు చేసిన పట్టించుకోని వైనం

యర్రగొండపాలెం: వైపాలెం నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి శ్రీలేఖ వ్యవహార శైలిపై పెద్ద ఎత్తున విమర్శలు వినిపిస్తున్నాయి. టీడీపీ జెండాలు ఎగురుతున్నా, ఆ పార్టీకి చెందిన భారీ ఫ్లెక్సీలు వేలాడుతున్నా కనీసమాత్రమైనా స్పందించని ఆమె.. వైఎస్సార్ సీపీకి సంబంధించి చిన్న పోస్టర్ కనిపించినా తొలగించేందుకు అత్యుత్సాహం చూపుతున్నారు. ఎక్కడైనా గోడలపై వైఎస్సార్ సీపీ కరపత్రాలు అంటించి ఉంటే కసితీరా ముక్కలు, ముక్కలుగా చించి వేయిస్తున్నారామె. ఎన్నికల కోడ్ ఉల్లఘించినవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, అటువంటి సమాచారం ఇవ్వాలని ప్రకటనలు ఇస్తున్న ఆమె.. టీడీపీ, బీజేపీ, బీవైఎస్ పార్టీ జెండాలు, ఫ్లెక్సీలు యథేచ్ఛగా వేలాడుతున్నాయని సమాచారం ఇచ్చినా స్పందన శూన్యం. స్థానిక ఆర్‌అండ్‌బీ బంగ్లా రోడ్డులో టీడీపీ పార్టీ కార్యాలయానికి భారీ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారని, త్రిపురాంతకం రోడ్డులో బీవైఎస్ పార్టీ జెండాలు ఎగురుతున్నాయని గత నెల 25వ తేదీన సాక్షిలో కథనం ప్రచురించినప్పటికీ ఆమె స్పందించలేదు. పట్టణానికి కిలోమీటరు దూరంలో ఉన్న బీవైఎస్ పార్టీ జెండాలు తీయించారు. ఎన్నికల కమిషన్ నిబంధనలకు విరుద్ధంగా టీడీపీ కార్యాలయానికి ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని అలాగే వదిలేశారు. పట్టణంలోని మార్కాపురం రోడ్డులో ఉన్న బీజేపీ కార్యాలయం ఫ్లెక్సీని కూడా తీయించలేదు. కొలుకుల రోడ్డులో వైఎస్సార్ సీపీ కార్యాలయం బోర్డును మాత్రం ఆగమేఘాలపై తొలగించారు. నీళ్ల తోలే వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొనే ప్రతి కార్యక్రమంపై ఆర్వో గట్టి నిఘా ఉంచారు. ప్రత్యేక స్క్వాడ్‌ను కూడా ఏర్పాటు చేశారు. గత నెల 30వ తేదీన టీడీపీ ఎంపీ అభ్యర్థి మాగుంట ఇక్కడి బంగ్లా రోడ్డులో ర్యాలీ నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా దాదాపు 20 కార్లతో కూడిన కాన్వాయ్ అనుసరిస్తున్నా నిలువరించే ప్రయత్నం చేయలేదు. గత నెల 26వ తేదీన వైపాలెం మండలంలోని వాదంపల్లెలో అనుమతి లేకుండా టీడీపీలో చేరికల కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గత నెల 28న పెద్దదోర్నాల మండలంలోని హసనాబాద్‌లో డోర్ టూ డోర్ పర్మిషన్ తీసుకున్న టీడీపీ అభ్యర్థి బహిరంగంగా పార్టీ సమావేశం ఏర్పాటు చేశారు. టీడీపీ నేతలు యథేచ్ఛగా ‘కోడ్’ ఉల్లంఘిస్తున్నా మౌనందాల్చడం, వైఎస్సార్ సీపీ కార్యక్రమాల విషయంలో మరోలా వ్యవహరించడంపై నియోజకవర్గంలో పెద్ద ఎత్తున చర్చ నడుస్తోంది.

కుట్రల కూటమికి తప్పదు ఓటమి

- రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయం తథ్యం
- వలంటీర్ల సేవలు మళ్లీ కొనసాగుతాయి
- ఎన్నికల ప్రచారంలో వైఎస్సార్ సీపీ కనిగిరి అభ్యర్థి దద్దాల నారాయణ



దద్దాలకు స్వాగతం పలుకుతున్న వృద్ధులు, వైఎస్సార్ సీపీ శ్రేణులు

పీసీపల్లి: ఏపీలో మళ్లీ కొనసాగేది వైఎస్సార్ సీపీ ప్రభుత్వమే కనిగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి దద్దాల నారాయణ పేర్కొన్నారు. మంగళవారం పీసీపల్లి మండల పరిధిలోని చౌటగోగులపల్లి, రామాపురం, గుదేవారిపాలెం, వెంగళాపురం, నేరేడుపల్లి, పోతవరం గ్రామాల్లో సర్పంచ్‌లు వెంకట్రావ్, నజీర్‌బాషా, కోఆప్షన్ సభ్యులు కరీమ్ బాయ్, మాజీ సర్పంచ్ ఢిల్లీ రెడ్డి, కరీమ్ బాయ్, పుల్లారెడ్డి, యర్రంరెడ్డి మోహన్ రెడ్డి, రేగుల బాలయ్య, శీలం సుదర్శనంతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దద్దాలకు ఆయా గ్రామాల నాయకులు ఘన స్వాగతం పలికారు. ఇంటింటి ప్రచారంలో దద్దాల ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలుకరిస్తూ సంక్షేమ లబ్ధిని వివరించారు. ప్రజలనుద్దేశించి ఆయన మాట్లాడుతూ.. అధికారం కోసం కుట్రలు పన్నుతున్న టీడీపీ కూటమికి ఓటమి తప్పదని చెప్పారు. పలువురు వృద్ధులు దద్దాలను కలిసి వలంటీర్ల సేవలు నిలిచిపోవడంపై ఆందోళన వ్యక్తం చేయగా వారికి భరోసా ఇచ్చారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే వలంటీర్లు మళ్లీ వస్తారని, సంక్షేమ పథకాలు కొనసాగుతాయని వృద్ధులతో అన్నారు. వృద్ధులు, దివ్యాంగులకు పింఛను అందకుండా ప్రతిపక్షాలు కుట్రలు చేయడం సిగ్గుమాలిన చర్య అని దుయ్యబట్టారు. కార్యక్రమంలో పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి, చింతలచెరువు సూర్యనారాయణరెడ్డి, పిచ్చిరెడ్డి, పరిమి వెంకటేశ్వర్లు, కనిగిరి జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి, మండల కన్వీనర్ బొర్రారెడ్డి, ఎంపీపీ అత్యాల జపన్య, జెడ్పీటీసీ లక్ష్మీకాంతం ఓకేరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీల సంక్షేమానికి సీఎం జగన్ కృషి

- రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ షంషేర్ ఆలీబేగ్



వివరాలు వెల్లడిస్తున్న షంషేర్ ఆలీబేగ్

మార్కాపురం: రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇచ్చిందని మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ మీర్జా షంషేర్ ఆలీబేగ్ పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం ఆయన మార్కాపురంలోని తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. జిల్లాలో ఈ ఆర్థిక సంవత్సరంలో జగనన్న విద్యా దీవెన కింద 3,242 మంది విద్యార్థులకు 1,94,38,850 రూపాయలను తల్లుల ఖాతాలకు జమ చేసినట్లు వెల్లడించారు. జగనన్న వసతి దీవెన కింద 3,152 మంది విద్యార్థులకు 3.01 కోట్ల రూపాయలను వారి తల్లుల ఖాతాల్లో ప్రభుత్వం జమ చేసిందని తెలిపారు. జిల్లాలో షాదీఖానాల నిర్మాణాలకు కూడా వైఎస్ జగన్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇచ్చినట్లు చెప్పారు. ఒంగోలులో షాదీఖానా నిర్మాణానికి 2.50 కోట్ల రూపాయలు, మార్కాపురంలో 2 కోట్ల రూపాయలు, యర్రగొండపాలెం షాదీఖానా నిర్మాణానికి 35 లక్షల రూపాయలు మంజూరు చేశారని వివరించారు. వీటిలో ఒంగోలు, యర్రగొండపాలెం షాదీఖానా నిర్మాణాలు పూర్తయ్యాయని తెలిపారు. జిల్లాలో 2020–21 ఆర్థిక సంవత్సరంలో 31 చర్చిలు మంజూరు చేసి పూర్తి చేశారని చెప్పారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని సంతమాగులూరులో కమ్యూనిటీ హాలు నిర్మాణానికి రూ.50 లక్షలు, సీఎస్‌పురం మండలం అరివేముల కమ్యూనిటీ హాలు నిర్మాణానికి 12 లక్షల రూపాయలు మంజూరు చేశామన్నారు. పాస్టర్ల గౌరవ వేతనంలో ఫేజ్ 1 కింద 423 మంది, ఫేజ్ 2 కింద 178 మంది మొత్తం 601 మంది పాస్టర్లకు ఒక్కొక్కరికి నెలకు రూ.5 వేల చొప్పున గౌరవ వేతనాన్ని వారి ఖాతాలకు జమ చేసినట్లు తెలిపారు. కోవిడ్ సమయంలో 2,495 మంది పాస్టర్లకు రూ.5 వేలు గౌరవ వేతనం అందించిన విషయాన్ని గుర్తు చేశారు. జిల్లా వ్యాప్తంగా 376 మసీదుల్లో పనిచేస్తున్న ఇమామ్‌లకు ప్రతి నెలా రూ.8 వేలు, మౌజమ్‌లకు రూ.5 వేల చొప్పున 48.88 లక్షల రూపాయలను అందించినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం ఇమామ్‌ల గౌరవ వేతనాన్ని రూ.5 వేల నుంచి రూ.10 వేలకు, మౌజమ్‌ల గౌరవ వేతనాన్ని రూ.3 వేల నుంచి రూ.5 వేలకు పెంచినట్లు తెలిపారు. కోవిడ్ సమయంలో 218 మంది ఇమామ్, మౌజమ్‌లకు ప్రభుత్వం గౌరవ వేతనంగా రూ.10.90 లక్షలు చెల్లించిన విషయాన్ని గుర్తు చేశారు. నేషనల్ ప్రీమెట్రిక్ స్కాలర్‌షిప్ కింద 1421 మంది, పోస్టు మెట్రిక్ స్కాలర్‌షిప్ కింద 2070 మంది, మెరిట్ కం మీన్స్ స్కాలర్‌షిప్ కింద 296 మంది, హజరత్ బేగం స్కాలర్‌షిప్ కింద 170 మందిని అర్హులుగా గుర్తించినట్లు వివరించారు. మైనార్టీల సంక్షేమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారనేందుకు ఈ గణాంకాలే నిదర్శనమని షంషేర్ అలీబేగ్ స్పష్టం చేశారు.

రూ.2.35 కోట్ల నగదు, వస్తువులు

తనిఖీల్లో స్వాధీనం

- ఎస్పీ పి పరమేశ్వరరెడ్డి



పెరల్ డిస్టిలరీ వద్ద చెక్‌పోస్టును పరిశీలిస్తున్న ఎస్పీ పరమేశ్వరరెడ్డి

సింగరాయకొండ (కొండపి): సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ ఆదేశాలతో జిల్లా సరిహద్దుల్లో 18 చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ పీ పరమేశ్వరరెడ్డి తెలిపారు. సింగరాయకొండ మండల పరిధిలోని పెరల్ డిస్టిలరీ కంపెనీ సమీపంలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును మంగళవారం మధ్యాహ్నం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ చెక్‌పోస్టుల తనిఖీల్లో ఇప్పటి వరకు రూ.2.35 కోట్ల విలువైన నగదు, బంగారం, మద్యం వంటివి స్వాధీనం చేసుకున్నామన్నారు. ప్రతి చెక్‌పోస్టు వద్ద సీసీ కెమెరా, కమ్యూనికేషన్ వ్యవస్థను ఏర్పాటు చేశామని, ఇన్‌చార్జిగా అధికారిని నియమించి మూడు షిఫ్టులుగా సిబ్బందిని ఏర్పాటు చేశామన్నారు. అంతేకాక ప్రజలకు కూడా అధిక మొత్తంలో నగదు, బంగారు వస్తువులు తీసుకు రావద్దని సూచనలు ఇచ్చామన్నారు. చెక్‌పోస్టుల వద్ద తనిఖీలకు ప్రజలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎన్నికలు సజావుగా జరగాలన్నదే ప్రధాన ఉద్దేశమని ఆయన వివరించారు.

ఎస్సై కార్యాలయం తనిఖీ

సింగరాయకొండ పోలీస్‌స్టేషన్‌ను ఎస్పీ పరమేశ్వరరెడ్డి తనిఖీ చేశారు. స్టేషన్ లోని జైలు గదులను పరిశీలించి కార్యాలయ రికార్డులను తనిఖీ చేశారు. స్టేషన్ ఆవరణలో ప్రమాదాల కారణంగా తీసుకుని వచ్చిన వాహనాలను పరిశీలించి సిబ్బందికి తగిన సూచనలు ఇచ్చారు. అడిషనల్ ఎస్పీ కే నాగేశ్వరరావు, అడిషనల్ ఎస్పీ ఏఆర్ ఎంఎస్ఎస్ అశోక్ బాబు, ఒంగోలు డీఎస్పీ కిషోర్‌బాబు, సీఐ దాచేపల్లి రంగనాథ్, ఎస్సై టీ శ్రీరామ్, ఏ నాగేశ్వరరావు, ఏఎస్సై షేక్ మహబూబ్‌బాషా పాల్గొన్నారు.

యాదవుల పక్షపాతి జగనన్న



మాట్లాడుతున్న తాటిపర్తి చంద్రశేఖర్

యర్రగొండపాలెం: యాదవ సామాజిక వర్గం అంచెలంచెలుగా ఎదిగేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బాటలు వేశారని, జరగబోయే ఎన్నికల్లో జిల్లా నుంచి రెండు నియోజకవర్గాలను యాదవులకు కేటాయించారని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం స్థానిక వైష్ణవి గార్డెన్స్‌లో సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ మూడమంచు బాలగురవయ్య అధ్యక్షతన జరిగిన నియోజకవర్గ స్థాయి యాదవ ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. బీసీలంటే బ్యాక్ వర్డ్ క్యాస్ట్ కాదని, దేశానికే వెన్నెముకలాంటివారని, గతంలో ఎన్నడూ లేని విధంగా ఆర్థికంగా తాము స్వయం శక్తిగా ఎదిగేందుకు యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేసింది తమ ప్రభుత్వమేనని, రాష్ట్రంలో 14 మంది కార్పొరేటర్లు, 21 మంది ఏఎంసీ చైర్మన్లు, 1564 మంది జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, రెండు మేయర్ పదవులు జగనన్న కేటాయించి యాదవులను రాజకీయంగా ముందుకు తీసుకెళ్లారని గుర్తు చేశారు. ఇటువంటి అవకాశాలను మరిన్ని అందిపుచ్చుకోవాలంటే తిరిగి జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో చంద్రబాబు యాదవులను ఓటు బ్యాంకుగా వాడుకొని వదలేసిన దుర్మార్గుడని, ఇప్పుడు ఏదో చేస్తానని మొసలి కన్నీరు కార్చుతున్నాడని విమర్శించారు.

రాష్ట్రంలోనూ దుష్టచతుష్టయ పాత్రలు

ఎడ్యుకేషన్ ఇన్‌ఫ్రా డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ యనమాల నాగార్జున యాదవ్ మాట్లాడుతూ కౌరవ సామ్రాజ్యంలో దుర్యోధనుడు, దుశ్శాసునుడు, కర్ణుడు, కంసుడు అనే దుష్ట చతుష్టయం ఉండేవారని, ఇప్పుడు రాష్ట్రంలో కూడా చంద్రబాబు, పవన్ కల్యాణ్, రామోజీరావు, బీజేపీ అనే దుష్టచతుష్టయంలు ఉన్నారని చెప్పారు. ఇటువంటి వారు ఎంతమంది వచ్చినా జగన్‌మోహన్‌రెడ్డికి కురుక్షేత్రంలో అర్జునుడిలా గెలుపు సునయాసంగా ఉంటుందని చెప్పారు. రాష్ట్రంలో ఉన్న 175 అసెంబ్లీ స్థానాల్లో వైఎస్సార్ సీపీ విజయం సాధిస్తుందని, అందుకు యాదవులందరూ సహకరించాలని, అప్పుడే రాష్ట్రం నుంచి దుష్టచతుష్టయాన్ని తరిమి కొట్టగలిగే వారమవుతామని పేర్కొన్నారు. ఆత్మీయ సమ్మేళనంలో నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు వెన్నా హనుమారెడ్డి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర బీసీ విభాగం జోన్–5 ఇన్‌చార్జి బొట్ల రామారావు యాదవ్, వివిధ విభాగాల యాదవ సంఘ నాయకులు, ప్రజాప్రతినిధులు రాచగొర్ల పిచ్చయ్య, గుమ్మా ఎల్లేష్, ఒంటేరు నాగేశ్వరరావు, తోకల ఆవులయ్య, మేకల వెంకటేశ్వర్లు, దొమకాల వెంకటేశ్వర్లు, పంది గంగరాజు, గద్దం సుబ్బయ్య, పంది నాగేశ్వరరావు, పోటు గంగయ్య, మూడమంచు రాజారావు, బత్తుల కాశయ్య, రాగాల వెంకటయ్య, అంగిరేకుల ఆదినారాయణ, బడిగొడుగుల మస్నేయ్య, ఎద్దు తిరుపతిరావు, మువ్వ ఐలయ్య, పొన్నబోయిన నాసరయ్య, సంపతి వెంకటరాములు, కొల్లపాటి ఆంజనేయులు, పొన్నెబోయిన వెంకటనారాయణ, గుమ్మా చిన్న వీరయ్య, నాలి రజిని, ఒంటేరు రాజయ్య, మురారి గాలెయ్య, మాలాది పెద్ద అబ్బయ్య, పెద్దకోట పెద్ద పోలయ్య, కంచర్ల దినేష్, బాలఏగయ్య పాల్గొన్నారు.

చంద్రబాబువి హామీలు కాదు.. డ్రామాలు

- ఎన్నికలు ముగిసే వరకు పచ్చి అబద్ధాలు చెబుతాడు
- ప్రజలందరికీ అండ.. వైఎస్సార్ సీపీ జెండా
- ఎన్నికల ప్రచారంలో ఆ పార్టీ దర్శి అభ్యర్థి బూచేపల్లి శివప్రసాదరెడ్డి
- అభివృద్ధిని చూసి ఓటేయాలని ప్రజలకు విజ్ఞప్తి



కార్యకర్తలతో కలిసి గ్రామంలో ప్రచారం చేస్తున్న శివప్రసాద్‌రెడ్డి

కురిచేడు: చంద్రబాబు హామీలన్నీ ఎన్నికల వరకేనని, 14 ఏళ్ల అధికారంలో ఉన్న ఆయన ఏ ఒక్క హామీనీ సక్రమంగా అమలు చేయలేదని వైఎస్సార్ సీపీ దర్శి అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి విమర్శించారు. మన ఊరికి మన శివన్న కార్యక్రమంలో భాగంగా మండలంలోని పడమరకాశీపురం, రామాంజనేయ కాలనీ, నాంచారపురం, ప్రతిజ్ఞాపురి కాలనీ, ముష్ఠ గంగవరం గ్రామాల్లో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, సతీమణి నందినితో కలిసి పర్యటించారు. వీరికి ఆయా గ్రామాల్లో ప్రజలు హారతులిచ్చి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల వేళ ప్రజలకు హామీలిచ్చి గద్దెనెక్కిన తర్వాత మరిచిపోయిన ‘గజిని’ చంద్రబాబు అని ధ్వజమెత్తారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలే కాకుండా, ఇవ్వని హామీలను సైతం అమలు చేసి ప్రజలకు మేలు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదని కొనియాడారు. గడిచిన 20 ఏళ్లుగా బూచేపల్లి కుటుంబం ప్రజాసేవకే అంకితమైందని, మీ కుటుంబ సభ్యుడిగా భావించి రానున్న ఎన్నికల్లో ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. వైఎస్సార్ హయాంలో అప్పటి దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి సుబ్బారెడ్డి.. అడవి బిడ్డలకు నివాస స్థలం, సాగు భూములు అందించిన విషయాన్ని గుర్తుచేశారు. రామాంజనేయకాలనీ ప్రజల దాహార్తి తీర్చేందుకు మంజూరైన ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణానికి అటవీశాఖ అనుమతి రావాల్సి ఉందన్నారు. సీఎం వైఎస్ జగన్ పాలనలో ప్రజలకు అందిన సంక్షేమ లబ్ధిని వివరించారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ ఎస్ఎం బాషా, పడమరకాశీపురం, కురిచేడు, కల్లూరు సర్పంచ్‌లు సాదం రాజేశ్వరి, నక్కా రామకృష్ణ, కేసనపల్లి కృష్ణయ్య, జెడ్పీటీసీ నుసుం వెంకటనాగిరెడ్డి, వైఎస్సార్ సీపీ సాంస్కృతిక విభాగం జిల్లా కన్వీనర్ షేక్.సైదా, సాదం నాసరయ్య, పోలెబోయిన పెద్ద పెద్దయ్య, ఎస్.చిన్న వెంకటసుబ్బయ్య, గద్దం ఎల్లయ్య,యం రాజయ్య, సాదం శ్రీను, ఎల్లయ్య, ఎం.కిరణ్‌బాబు, పి.ప్రభుదాసు, పి.దేవసహాయం, పి.సామేలు, కె.హేమంతకుమార్‌రెడ్డి, ఆవులమంద ఎంపీటీసీ పునుగుపాటి పార్వతి, పెద్దయ్య, లింగయ్య, బీసీ ఎర్రయ్య, మువ్వా ముసలయ్య,పులిమి పెద్ద ఆంజనేయులు, నక్కా నాగయ్య, పల్లె బాబు, కటికల ఏసోబు, బొజ్జా శ్రీను, చలంచర్ల శ్రీను, గద్దె వెంకట నారాయణ, పి.కోటేశ్వరరావు, దేవినేని వీరాంజనేయులు, టి. వెంకటేశ్వర్లు, జి.బాలకోటయ్య, వెంకటేశ్వర్లు, నారు శ్రీనివాసులరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ మేరువ సుబ్బారెడ్డి, కురిచేడు ఎంపీటీసీ కానాల శివారెడ్డి, మాజీ సొసైటీ ప్రెసిడెంట్లు మర్రి సుబ్రహ్మణ్యం, గోగులముడి లింగారెడ్డి, మేరువ పిచ్చిరెడ్డి, ఊట్ల వెంకటేశ్వర్లు, పాతకోట వెంకటరెడ్డి, వీరగంధం కోటయ్య, నుసుం ప్రతాపరెడ్డి, నుసుం సుబ్బారెడ్డి, బత్తుల చిన సుబ్బయ్య, వేమా చిన్న వెంకటేశ్వర్లు, పుల్లారెడ్డి, వెంకటరమణ, జక్రయ్య, రమేష్, నరసింహ, కృష్ణ, కొండయ్య

‘ఒంగోలు గిత్తల’ కోలాహలం



ఎడ్ల పోటీలను ప్రారంభిస్తున్న కమిటీ సభ్యులు



బహుమతులు అందజేస్తున్న నిర్వాహకులు

- ముగిసిన రాష్ట్ర స్థాయి ఎడ్ల పందేలు

కొనకనమిట్ల: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వెలుగొండ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ చైర్మన్ సానికొమ్ము తిరుపతిరెడ్డి, మేకలవారిపల్లి రెడ్ల సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న రాష్ట్రస్థాయి ఎడ్ల పందేలు ఉత్సాహంగా సాగుతున్నాయి. మంగళవారం ఆరుపండ్ల సైజు విభాగంలో ఎడ్ల బలప్రదర్శన పోటీలు వెలుగొండ క్షేత్రంలో కోలాహలంగా జరుగుతున్నాయి. ఎడ్ల బండలాగుడు పోటీలను ఆలయ కమిటీ చైర్మన్ సానికొమ్ము తిరుపతిరెడ్డి, మేకలవారిపల్లి రెడ్ల సంఘం సభ్యులు పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రైతులకు పశు సంపద అంటే ఎనలేని ఇష్టమని, ఒంగోలు జాతి గిత్తల ఖ్యాతిని మరింత పెంచాల్సిన అవసరం ఉందన్నారు. శ్రీవారి రథోత్సవం కావడంతో ఎడ్ల బల ప్రదర్శన పోటీలు చూసేందుకు ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఆరు పండ్ల విభాగంలో 6 జతల ఎడ్లు తలపడ్డాయి. బండలాగుడు ప్రదర్శనలో నువ్వా, నేనా అన్న రీతిలో ఎడ్ల జతలు బండ లాగడంతో చూడటానికి జనం ఎగబడ్డారు. గెలుపొందిన ఎడ్ల యజమానులకు బహుమతులు అందజేశారు. న్యాయ నిర్ణేతలుగా వెంకటరామిరెడ్డి, ఎల్ఐసీ వెంకటరెడ్డి, ఆదిరెడ్డి, బహ్మారెడ్డి వ్యవహరించారు. ఎడ్ల పందేలను తిలకించటానికి, తిరునాళ్లకు వచ్చిన భక్తులకు సామాజిక అన్నదాన సత్రాల్లో భోజన వసతి కల్పించారు.

ఏసీబీ వలలో టంగుటూరు ఎస్ఐ

- ఓ కేసు విషయంలో బాధితుల నుంచి రూ.లక్ష డిమాండ్
- నగదు తీసుకుంటుండగా పట్టుకున్న ఏసీబీ అధికారులు



పట్టుబడిన ఎస్ఐ నాగేశ్వరరావు

టంగుటూరు: అక్రమార్కులకు వత్తాసు పలికిన ఎస్ఐ చివరకు ఏసీబీ అధికారులకు చిక్కాడు. వివరాల్లోకి వెళ్తే.. టంగుటూరు మండలం కాకుటూరివారిపాలెంలో బ్యారన్ అక్రమంగా నిర్మిస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని ఆ గ్రామ సర్పంచ్ కొమ్మినేని రమణమ్మ కుమారులు శ్రీనివాసులు, వెంకట్రావు ఇటీవల టంగుటూరు ఎస్ఐ నాగేశ్వరరావుకు ఫిర్యాదు చేశారు. సర్పంచ్ కుమారులు తనను బెదిరిస్తున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని బ్యారన్ నిర్మిస్తున్న వ్యక్తి కూడా ఎస్ఐకి ఫిర్యాదు చేశాడు. ఈ క్రమంలో సర్పంచ్ కుమారులు తమపై కేసు నమోదు చేయకుండా 41ఏ కింద నోటీసు ఇచ్చి వదిలేయాలని, అందుకుగాను రూ.లక్ష ఇస్తామని మధ్యవర్తుల ద్వారా ఎస్ఐతో ఒప్పందం కుదుర్చుకున్నారు. ఆ మేరకు గత నెల 29న మేదరమెట్ల వద్ద ఓ హోటల్‌లో ముందుగా రూ.30 వేలు అడ్వాన్స్‌గా తీసుకున్నాడు. మిగిలిన నగదు ఇవ్వడం ఇష్టంలేని సర్పంచ్ కుటుంబ సభ్యులు ఈ నెల 1న ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. ఏసీబీ డీఎస్పీ శ్రీనివాసరావు సూచనలతో కొమ్మినేని శ్రీనివాసరావు టంగుటూరులోని చెల్లమ్మతోటలో ఎస్ఐ ఉంటున్న ఇంటి వద్దకు చేరుకుని బయట వేచి ఉన్నాడు. ఎస్ఐ తన కారులో వచ్చి నగదు తీసుకున్నాడు. అప్పటికే అక్కడ మాటువేసి ఉన్న ఏసీబీ అధికారులు ఎస్ఐని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వెంటనే అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు.

సాక్షి ప్రకాశం

బుధవారం । 3 । ఏప్రిల్ । 2024



అట్టుంటది మేడంతోని..
వైపాలెం నియోజకవర్గ ఎన్నికల అధికారి శ్రీలేఖ వ్యవహార శైలిపై విమర్శలు వెల్లువెత్తు తున్నాయి. టీడీపీ, బీజేపీ జెండాలు ఎగురుతున్నా, ఫ్లెక్సీలు ఉన్నా పట్టించుకోవడం లేదు. - IIలో..



యాదవుల పక్షపాతి జగనన్న
యాదవుల సంక్షేమానికి కృషి చేస్తూ యాదవుల పక్షపాతిగా సీఎం జగన్ ఉన్నారని వైపాలెం వైఎస్సార్ సీపీ అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. - IIలో..

గరిష్టం/కనిష్టం
37.5/26.6

వాతావరణం
ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది. పగటి ఉష్ణోగ్రతలు పెరుగుతాయి. ఉక్కపోతగా ఉంటుంది.

రంజాన్ వేళలు

బుధవారం - ఇఫ్తార్ : సా॥ 6.28
గురువారం - సహరీ : ఉ॥ 4.42



న్యూస్‌రీల్

ఎస్పీ పరమేశ్వర రెడ్డి బదిలీ



ఒంగోలు సబర్బన్: జిల్లా ఎస్పీగా పనిచేస్తున్న పీ.పరమేశ్వర రెడ్డి బదిలీ అయ్యారు. ఈ మేరకు కేంద్ర ఎన్నికల కమిషన్ నిర్ణయం తీసుకుంది. అందులో భాగంగా రాష్ట్ర ఎన్నికల అధికారి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఎస్పీ పీ.పరమేశ్వర రెడ్డి తిరుపతి నుంచి ఇక్కడకు బదిలీపై వచ్చి ఫిబ్రవరి 12, 2024న ఎస్పీగా బాధ్యతలు చేపట్టారు. సరిగ్గా ఎస్పీగా బాధ్యతలు చేపట్టి 50 రోజులైంది. రానున్న సాధారణ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని జిల్లాలో శాంతిభద్రతలపై ఆయన ప్రత్యేక దృష్టి సారించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణే లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా ముందస్తు చర్యలు చేపట్టారు. ఓటర్లకు స్వేచ్ఛాయుత వాతావరణం కల్పించేందుకు 887 మంది రౌడీ షీటర్లను బైండోవర్ చేసుకున్నారు. వారితో పాటు 426 మంది ఎలక్టోరల్ అఫెండర్లను కూడా బైండోవర్ చేసుకున్నారు. గ్రామాల్లో ఎన్నికలకు సంబంధించి మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ (ఎంసీసీ) గురించి అవగాహన కల్పించారు. ఇతర శాఖల అధికారులతో సమన్వయంగా సమావేశాలు నిర్వహిస్తూ గ్రామాల్లో ఎలాంటి గొడవలు, అల్లర్లకు తావులేకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. అయితే ఇప్పటి వరకు నూతన జిల్లా ఎస్పీగా ఎవరినీ నియమించలేదు.

కౌంటింగ్ కేంద్రాలు పటిష్టంగా ఏర్పాటు చేయాలి


స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ కేంద్రాల ముందస్తు ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీలు

ఒంగోలు అర్బన్: సాధారణ ఎన్నికల నేపథ్యంలో స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ కేంద్రాలను పటిష్టంగా ఏర్పాటు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం రైజ్ ఇంజినీరింగ్ కాలేజీలో ఏర్పాటు చేయనున్న స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ కేంద్రాల ముందస్తు ఏర్పాట్లను ఎస్పీ పరమేశ్వరరెడ్డితో కలిసి కలెక్టర్ పరిశీలించారు. జిల్లాకు సంబంధించిన అన్నీ అసెంబ్లీ నియోజకవర్గాల కౌంటింగ్ ఒకే ఆవరణలో ఉన్నందున ఆయా నియోజకవర్గాల ఓట్ల కౌంటింగ్‌కు వేరు, వేరు సముదాయాల్లో చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించి తగు సూచనలు చేశారు. పోలింగ్ పూర్తయిన తర్వాత వచ్చే ఈవీఎం, ఇతర స్టాట్యూటరీ సామగ్రిని స్వీకరించేందుకు రిసెప్షన్ కేంద్రాల ఏర్పాట్లపై కలెక్టర్ పలు సూచనలు చేశారు. జిల్లాలోని అన్నీ నియోజకవర్గాలకు సంబంధించిన ఈవీఎంలు, ఇతర సామగ్రిని రైజ్ ఇంజినీరింగ్ కాలేజీలోని స్ట్రాంగ్ రూముల్లో భద్రపరుస్తారన్నారు. కౌంటింగ్ ప్రక్రియకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తగిన జాగ్రత్తలు వహించాలన్నారు. కలెక్టర్‌తో పాటు జేసీ గోపాలకృష్ణ, డీఆర్ఓ శ్రీలత ఉన్నారు.



ఆమె పేరు ఇనకల్లు దేవమ్మ. బేస్తవారిపేట గ్రామంలోని అంబేడ్కర్‌కాలనీకి చెందిన ఈమె ఎనిమిదేళ్లుగా పక్షవాతంతో బాధపడుతోంది. ఆలనాపాలనా చూసుకునే భర్త ప్రకాశం రెండేళ్ల క్రితం మరణించాడు. వీరికి ముగ్గురు అమ్మాయిలు, ఒక అబ్బాయి. అందరికీ వివాహాలు అయ్యాయి. కుమారుడు వేరే రాష్ట్రంలో ఉంటున్నాడు. బంధువుల సంరక్షణలో దేవమ్మ కాలంగడుపుతోంది. కనీసం మంచం నుంచి కిందకు అడుగుపెట్టే పరిస్థితి లేదు. నెలనెలా వచ్చే పింఛన్ ఆమెకు కొండంత అండగా ఉంటోంది. ఇప్పుడు సచివాలయానికి కూడా వెళ్లలేని పరిస్థితిలో ఉంది. వలంటీర్ల సహకారంతో ప్రతి నెలా 1వ తేదీన ఇంటికి వచ్చి పింఛన్ అందజేసేవారు. టీడీపీ నీచ రాజకీయాలకు ఈమె ఇప్పుడు దిక్కుతోచని స్థితిలో ఉండిపోయింది.




మంచంపై ఉన్న ఆ వృద్ధురాలి పేరు ముటుకూరి గురవమ్మ. వయస్సు 92 సంవత్సరాలు. పుల్లలచెరువు ఎస్సీ పాలేనికి చెందిన ఆమె మంచంపైనే కాలకృత్యాలు తీర్చుకునేది. ఉన్న నలుగురు కుమారులు కూలిపనికి వెళ్తారు. వారు వేరుపడి వృద్ధురాలిని ప్రత్యేకంగా ఒక రేకుల షెడ్డులో ఉంచారు. ఆ అవ్వకు వచ్చే పింఛనే ఆధారం. ప్రతినెలా అవ్వా అంటూ పలకరిస్తూ వలంటీరు ఇచ్చే పింఛన్ కోసం ఒకటో తేదీ ఎప్పుడు వస్తుందా అని ఎదురుచూస్తూ ఉంటుంది. వలంటీర్ల ద్వారా పింఛన్ ఆపేయడంతో ఆ వృద్ధురాలికి తీరని కష్టం వచ్చిపడింది. కనీసం కర్రపట్టుకొని రెండు అడుగులు వేయలేని ఆమె సచివాలయం దాకా ఏ విధంగా వెళ్లాలన్న ఆలోచనతో రెండు రోజులుగా సతమతమవుతోంది. 'నాకు పింఛన్ ఇచ్చి ఆయుష్షు పెంచుతున్న జగన్ మనువడికి నాలాంటోళ్ల దీవెనలు ఉంటాయి. వలంటీర్ ద్వారా పింఛన్ ఆపు చేయించిన వారు నా దగ్గరకు వచ్చి ఇస్తారా. మా లాంటోళ్ల ఉసురు వాళ్లకు తగులుతుంది '' అంటూ ఆవేదన వ్యక్తం చేసింది.



ఈయన పేరు కటికల చిన్న యామయ్య, వయస్సు 76 సంవత్సరాలు. తర్లుపాడు మండలం గానుగపెంట ఎస్సీ కాలనీలో నివాసం ఉంటున్నాడు. ఈయన ఇద్దరు కుమారులు అనారోగ్యంతో మరణించారు. వృద్ధాప్యానికి తోడు పక్షవాతంతో ఒక కాలు, చేయి పడిపోయాయి. దీంతో జీవచ్ఛవంలా మంచంలోనే కాలం వెళ్లదీస్తున్నాడు. ప్రతి నెలా 1వ తేదీన వలంటీర్ ఇచ్చే రూ.3 వేల పింఛనే జీవనాధారం. వలంటీర్లు ఇక ఇంటికి వచ్చి పింఛను ఇవ్వరని భార్య తెలపడంతో తీవ్ర మనోవేదన చెందుతున్నాడు. కిలోమీటరు దూరంలో ఉన్న సచివాలయానికి మంచంపై నడవలేని స్థితిలో ఉన్న నేను ఎలా వెళ్లి పింఛను తెచ్చుకోవాలో అర్థంకావడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు

పండుటాకులు, ఒంటరి మహిళలు, దివ్యాంగుల జీవితాలకు భరోసా కల్పిస్తూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ప్రతినెలా ఒకటో తేదీనే వారి ఇంటి వద్దకే వలంటీర్లను పంపించి పింఛన్ అందజేస్తోంది. ప్రభుత్వానికి, వలంటీర్లకు మంచిపేరు రావడాన్ని జీర్ణించుకోలేని పచ్చదండు రాజకీయ కుట్రలతో వలంటీర్ల సేవలకు అడ్డుతగిలింది. సంక్షేమం పేదల దరి చేరకుండా వ్యవస్థలను అడ్డుపెట్టుకుని వారి నోట్లో మట్టికొడుతోంది. మంచంలో కదలలేని స్థితిలో ఉన్న అభాగ్యులు కూడా మండుటెండలో కిలోమీటర్ల దూరం వెళ్లి గంటల తరబడి పడిగాపులు కాసి పింఛన్లు తెచ్చుకోవాల్సిన దుస్థితి కల్పించింది. ఈ ప్రభుత్వంలో మాకు మంచి జరిగిందంటూ చల్లని దీవెనలందించిన పండుటాకులపై చంద్రబాబు పగబట్టి మా ఉసురుపోసుకుంటున్నాడంటూ వృద్ధులు, దివ్యాంగులు మండిపడుతున్నారు.

ఆధారం అందకుండా..



- పింఛన్ల పంపిణీపై పచ్చదండు కపట నాటకాలు
- అవ్వాతాతలకు పింఛన్ రాకుండా చేయడంతో వెల్లువెత్తుతున్న ఆగ్రహావేశాలు
- మండిపోతున్న ఎండలకు బయటికి వెళ్లి పింఛన్ తెచ్చుకునేదెలాగంటూ వృద్ధుల ఆవేదన
- ఏం పోయేకాలం వచ్చిందో అంటూ చంద్రబాబుపై మండిపడుతున్న దివ్యాంగులు

సాక్షి ప్రతినిధి, ఒంగోలు: ''ఇప్పుడు జిల్లాలో ఎక్కడకెళ్లినా ఇదే చర్చ... ఏ ఇంటికెళ్లి పలకరించినా అవ్వాతాతలు, అక్కా చెల్లెమ్మలు చంద్రబాబు తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చంద్రబాబు పింఛన్ రాకుండా చేశాడట కదా.. ఆయనకు ఏం పోయే కాలమొచ్చిందో.. చేతనైతే నేరుగా జగన్‌ను ఎదుర్కోవాలి కానీ ఇదేం పని. అయినా ఆయన ఏ రోజూ ఒక్క మంచి పనిచేయలేదు. పద్నాలుగేళ్లు ముఖ్యమంత్రిగా చేశానని గొప్పలు చెప్పుకోవడమే కానీ పేదలను ఏనాడూ పట్టించుకున్న పాపాన పోలేదని'' చెప్పుకుంటున్నారు. గత ఐదేళ్లుగా ప్రతి నెలా ఒకటో తేదిన పింఛన్ అందుకుంటున్న అవ్వాతాతలకు ఈ నెల పింఛన్ అందకుండా చేసిన పచ్చదండుపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రతి నెలా ఒకటో తేదినే వలంటీర్లు ఇంటి వద్దకు పింఛన్ డబ్బులు చేతికి ఇచ్చేవాళ్లు. ఇప్పుడు చంద్రబాబు చేసిన కుట్రలతో మళ్లీ పాత రోజులు వచ్చాయి. కర్ర చేతిలో లేకుండా అడుగు తీసి అడుగేయలేని అవ్వాతాతలు పింఛన్ కోసం 4, 5 కిలోమీటర్ల దూరం వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. వీరిలో పక్షవాతంతో మంచం పట్టిన వాళ్లున్నారు. కాలు చేయి పనిచేయక, నోటి నుంచి మాటలు సైతం రాని వాళ్లున్నారు. 90 శాతం అవయవాలు పనిచేయని దివ్యాంగులు ఉన్నారు. గడపదాటి బయటకు రాలేని ఒంటరి మహిళలు ఉన్నారు. చంద్రబాబు దుష్ట కూటమి వల్ల ఇప్పుడు వీరంతా ఇబ్బందుల్లో పడ్డారు. కన్నీరు పెట్టుకుంటూ శాపనార్థాలు పెడుతున్నారు.

ఇబ్బందుల్లో 2.95 లక్షల మంది పింఛన్‌దారులు..

జిల్లాలో 2,94,888 మంది లబ్ధిదారులు ప్రతినెలా పింఛన్లు తీసుకుంటారు. వీరిలో వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలతో పాటుగా మొత్తం 18 కేటగిరీలకు చెందిన వారికి ప్రభుత్వం రూ.3 వేల నుంచి రూ.10 వేల వరకు పింఛన్ అందజేస్తోంది. హెచ్ఐవీతో బాధపడుతున్న వారికి నేరుగా బ్యాంకులో డబ్బులు జమ చేస్తోంది. అవ్వాతాతల పింఛన్ల కోసం ప్రతి నెలా రూ.88.21 కోట్లను ప్రభుత్వం వెచ్చిస్తుంది. అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు ఇవ్వడం జరుగుతుంది. ఒకవేళ ఎవరికైనా రానివారుంటే వారికి సచివాలయాల ద్వారా వెంటనే పింఛన్ మంజూరు చేసేలా ఏర్పాటు చేసింది. ఇందుకోసం సచివాలయాల వ్యవస్థను ఏర్పాటు చేసి వలంటీర్లను సమకూర్చింది. జిల్లాలో 12,500 మంది వలంటీర్లు ప్రతి నెలా ఒకటో తేదీన తెలవారుజామునే అవ్వాతాతలకు ఇంటి తలుపుతట్టి మరీ పింఛన్లు అందజేస్తున్నారు. అవ్వాతాతల మోహాల్లో చిరునవ్వులు చూసి సహించలేని పచ్చమంద కడుపుమంటతో రగలిపోయింది. ఒకటో తేదీ వస్తే చాలు ఇంటింటికీ తిరిగి పింఛన్లు పంచే వలంటీర్లను చూసి వారిని ఇబ్బందులు పెట్టేందుకు నానా కుట్రలు చేయడం మొదలు పెట్టారు. ప్రతి నెలా ఇంటికి వచ్చే పింఛన్ డబ్బులు రాకపోవడంతో నిరుపేద అవ్వాతాతలు కన్నీరు పెట్టుకుంటుంటే , వలంటీర్లను పింఛన్లు పంపిణీ చేయకుండా అడ్డుకొన్న తెలుగుదేశం పార్టీ, జనసేన, బీజేపీ దుష్ట కూటమి నాయకులు సంబరాలు చేసుకోవడం పట్ల ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి.

నోటిఫికేషన్ విడుదలైనప్పటి నుంచే కుట్రలు మొదలు:

నిజానికి ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైనప్పటి నుంచే ఈ కుట్రలు మొదలయ్యాయి. కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ఈ నెల 16వ తేదీ తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలుగుదేశం ఆస్థాన పత్రిక ఈనాడు పింఛన్ల పంపిణీ గురించి ప్రశ్నించింది. పింఛన్ల పంపిణీ అనేది నిరంతర ప్రక్రియ అని, ఎప్పటిలాగే వలంటీర్లు పింఛన్లు పంపిణీ చేస్తారని కలెక్టర్ బదులిచ్చారు. అంటే ఒక వ్యూహం ప్రకారమే వలంటీర్లు పింఛన్లు పంపిణీ చేయకుండా తెలుగు దేశం పార్టీ అడ్డుకున్నారన్న విషయం స్పష్టమవుతోంది. కుట్రపూరితంగా వలంటీర్ల మీద ఎన్నికల సంఘానికి ఫిర్యాదులు చేశారు. పింఛన్లు పంపిణీ చేయకుండా వారిని అడ్డుకున్నారు. అయితే ఇప్పుడు కథ అడ్డం తిరిగింది. దుష్ట కూటమి ప్రయత్నాలపై జిల్లా వ్యాప్తంగా వ్యతిరేకత వెల్లువెత్తుతోంది.

చంద్రబాబు నాటి పరిస్థితులు వద్దు బాబోయ్...

వలంటీర్ల ద్వారా పింఛన్ పంపిణీ ఆగిపోవడంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. నాటి చంద్రబాబు పాలనలో పింఛన్ కోసం పడిన తిప్పలను గుర్తు చేసుకుంటున్నారు. పింఛన్ల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగడం, చెట్ల కింద పడిగాపులు కాయడం లాంటి చీకటి రోజులు మళ్లీ ఇప్పుడు దాపురించకుండా ఉండాలని కోరుకుంటున్నారు. పింఛన్ కోసం ఎండలో తిరగాల్సి వస్తుందేమో... క్యూలో నిలబడాల్సిన పరిస్థితి వస్తే ఏం చేయాలంటూ చర్చించుకుంటున్నారు. ఎలాంటి ఇబ్బంది పెట్టకుండా ఇంటి వద్దకు తెచ్చి పింఛన్లు ఇచ్చే వలంటీర్లను గుర్తు చేసుకుంటున్నారు. ఇలాంటి ఇబ్బందులు రాకుండా ఉండాలంటే ఈసారి కూడా జగనన్న కు ఓటేద్దామని చెప్పుకుంటున్నారు.

మాటమార్చి కపట నాటకాలు...

ఎప్పుడైతే అవ్వాతాతలకు పింఛన్లు పంపిణీ చేయకుండా తెలుగుదేశం పార్టీ అడ్డుకుందో క్షణాల్లోనే ఈ విషయం చాపకింద నీరులా జిల్లా మొత్తం వ్యాపించింది. ఈ నెల ఒకటో తేదీ పింఛన్లు తీసుకొని వలంటీర్లు ఇంటి వద్దకు రాకపోవడంతో అవ్వాతాతలు కూడా ఆరా తీశారు. చంద్రబాబు చేసిన కుట్ర తెలిసి శాపనార్థాలు పెడుతున్నారు. ఈ సెగ ఎన్నికల ప్రచారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ అభ్యర్థులకు తగిలింది. ఎన్నికల ప్రచారంలో ఎక్కడికి వెళ్లినా ప్రజలు ఈ విషయం గురించి నిలదీశారు. పండుటాకుల మీద ఈ నీచ రాజకీయాలేంటి అని కొందరు నేరుగా ముఖం మీదే అడిగేస్తున్నారు. దీంతో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు ప్రజలకు ముఖం చూపలేని పరిస్థితి నెలకొంది. ఈ పరిణామాలు చూసి బిత్తర పోయిన దుష్టకూటమి నాయకులు కపట నాటకాలకు తెరదీశారు. అవ్వాతాతల మీద ఎక్కడ లేని ప్రేమను ఒలకబోస్తూ వారికి వెంటనే పింఛన్లు పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలంటూ కలెక్టర్ సహా మండల స్థాయి అధికారులకు మొక్కుబడిగా వినతిపత్రాలు ఇచ్చారు. అంతేకాకుండా పింఛన్లు పంపిణీ చేసేందుకు ఖజానాలో డబ్బులు లేవంటూ అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మీద తప్పుడు ప్రచారం చేయడం మొదలెట్టారు. అయితే పచ్చదండు తీరును గమనిస్తున్న పింఛన్‌దారులు ఇప్పటి వరకు ప్రతినెలా ఠంఛనుగా పింఛన్ ఇచ్చేవారని..చంద్రబాబు కపట నాటకాలను నమ్మేది లేదంటూ తేల్చి చెబుతున్నారు.

మా ఉసురు చంద్రబాబుకు తగులుతుంది



ఈ ఐదేళ్లలో ప్రతి నెలా మా ఇంటి వద్దకే వచ్చి 1వ తేదీనే వలంటీర్ వచ్చి పింఛను ఇచ్చేవారు. టీడీపీ నాయకుల ఫిర్యాదులతో ఎన్నికల కమిషన్ వలంటీర్ల ద్వారా పింఛన్ల పంపిణీ చేయవద్దన్నారని తెలిసింది. అసలే ఎండాకాలం, సచివాలయాల వద్ద పడిగాపులు కాసి పింఛను తీసుకోవాలంటే ఎంత సమయం పడుతుందో తెలీదు. నాలాంటి వృద్ధులు గత ప్రభుత్వంలోలా గంటలకొద్దీ వేచి ఉండి పింఛను తీసుకునే పరిస్థితి వచ్చింది. వృద్ధుల పాపం చంద్రబాబుకు తగలక తప్పదు.

– పొట్టేండ్ల పుల్లయ్య (72), మార్కాపురం

వృద్ధులపై ఇంతటి కోపమెందుకు బాబూ..



వృద్ధులపైన టీడీపీ అధినేత చంద్రబాబుకు ఇంతటి కోపమెందుకు. వలంటీర్లు ప్రతినెలా 1వ తేదీ ఉదయం తలుపుతట్టి పింఛను అందించేవారు. మాకు ఏమైనా చిన్న సమస్య వచ్చినా మేమున్నామంటూ ఇంటివద్దకే వలంటీర్లు వచ్చేవారు. ఇప్పుడు టీడీపీ నాయకులు వలంటీర్లను అడ్డుకుని పింఛన్లు పంపిణీ చేయకుండా ఇబ్బంది పెడుతున్నారు. వలంటీర్లను అడ్డుకుంటే వీరికి ఒరిగేదేమిటో అర్థంకావడం లేదు.

– తుమ్మా దిబ్బయ్య (70), పూలసుబ్బయ్య కాలనీ, మార్కాపురం

పింఛన్ పంపిణీ అడ్డుకోవటం తగదు



ఇంటి దగ్గర నుంచి నడవలేని వృద్ధులకు నేరుగా పింఛన్ అందించేందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వలంటీర్లను నియమించి వారి ద్వారా ప్రతి నెలా ఠంఛన్‌గా 1వ తేదీన ఇంటికి వచ్చి నిద్రలేపి పింఛన్ ఇస్తున్నారు. అటువంటి వలంటీర్ వ్యవస్థపై చంద్రబాబు బురదజల్లడం మంచి పద్ధతి కాదు. ఏం పాపం చేశారని వృద్ధులను ఇబ్బందులపాలు చేస్తున్నారు. ఎన్నికల పేరు చెప్పి వలంటీర్లను దూరం చేసి మాలాంటి వాళ్ల ఉసురుపోసుకుంటున్నారు. వృద్ధుల పాపం చంద్రబాబుకు తప్పకుండా తగులుద్ది.

– చిరుగూరి రాజులు, గొట్లగట్టు

టీడీపీ దుర్మార్గమైన కుట్ర బట్టబయలు


పెళ్లూరులో ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే, మాజీమంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి

- మాజీమంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి

ఒంగోలు: పింఛన్ల పంపిణీపై తెలుగుదేశం పార్టీ దుర్మార్గమైన కుట్ర బట్టబయలైందని, నేడు జనం మొత్తం ఇదే చర్చించుకుంటున్నారని ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం రాత్రి స్థానిక 17వ డివిజన్‌లోని పెళ్లూరులో కుమారుడు బాలినేని ప్రణీత్‌రెడ్డితో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలినేని శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఒంగోలులో ఇళ్ల పట్టాలు ఇస్తుంటే కోర్టుకు వెళ్లారని, నేడు ముసలివాళ్లకు పెన్షన్ ఇస్తున్నా కోర్టుకు వెళ్లారని ముసలివాళ్లపై కూడా రాజకీయం చేయడానికి సిగ్గుండాలన్నారు. ఒక వైపు ఇంటింటికీ పెన్షన్ వద్దనేది వాళ్లే...జనంలో నిరసనలు రావడంతో ఇంటింటికి పెన్షన్ ఇవ్వమంటూ కలెక్టర్, మండల స్థాయిలో అధికారులకు విజ్ఞప్తులు చేసేదీ వాళ్లే అంటూ విమర్శించారు. బాలినేని ప్రణీత్‌రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించేలా రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేయాలని కోరారు. కార్యక్రమంలో బాలినేని వెంట 17వ డివిజన్ కార్పొరేటర్ నాగం వెంకట శేషయ్య, డివిజన్ అధ్యక్షుడు నాగం వెంకట్రావు, స్థానిక నాయకులు పసుపులేటి వాసు, రావూరి ఆంజనేయులు, ఎస్.కృష్ణ, పి.నారాయణ, మోహన్, వేణు, జి.వెంకట్రావు, ప్రసాదు, రాఘవయ్య, శ్రీను, కిషోర్, బ్రహ్మయ్య, జగన్ యాదవ్, చావలి మనోజ్, సుంకర నాగేశ్వరరావు, బత్తుల వెంకటస్వామి, సన్నెబోయిన వేణు, నక్కా చందు, బక్కమంతుల సుబ్బు, పెరుగు వంశీ, పెరుగు కళ్యాణ్, నక్కా ఏలేశ్వరరావు, సన్నెబోయిన అశోక్, సాంబు కృష్ణమోహన్, సాంబు అంకయ్య, చెన్నంశెట్టి సుబ్బారావు నాయుడుతోపాటు వైఎస్సార్‌సీపీ నగర అధ్యక్షుడు కటారి శంకర్, సాంస్కృతిక విభాగం జోనల్ ఇన్‌ఛార్జి బొట్ల సుబ్బారావు, పార్టీ నాయకులు కటారి ప్రసాద్, కేతా లలిత నాంచారమ్మ, నక్కల లీలాకుమారి, జిల్లెళ్లమూడి రమాదేవి, రాజు, దాసరి కరుణాకర్, తిర్లిక శ్రీనివాసులు, పురిణి ప్రభావతి, గొర్రెపాటి శ్రీనివాసరావు, పల్లా అనూరాధ, మేరీ కుమారి, శివకుమార్, గుర్రం వెంకయ్య, రావూరి ఆంజనేయులు, భీమేష్, మారెడ్డి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

చంద్రబాబుకు ఓటుతో బుద్ధి చెబుదాం

- మంత్రి ఆదిమూలపు సురేష్

మద్దిపాడు: ఓటు అనే ఆయుధంతో ప్రతిపక్షనేత నారా చంద్రబాబు నాయుడుకు తగిన బుద్ధి చెబుదామని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. మండలంలోని వేమవరం, రావిళ్లవారిపాలెం, వెంకటకృష్ణాపురం, మద్దిపాడు గ్రామాల్లో మంగళవారం పల్లెపల్లెకు సురేష్ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వలంటీర్ల ద్వారా ప్రతి నెలా అవ్వా, తాత, వికలాంగులకు పింఛన్ అందిస్తుంటే అది ఓర్వలేక చంద్రబాబునాయుడు కుట్రలు పన్నుతున్నారన్నారు. టీడీపీ అనుబంధ సంస్థతో ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేయించి, ఇంటి వద్దకే పింఛన్లు రాకుండా అడ్డుకున్నారన్నారు. ఆంధ్ర ప్రజలు ఎప్పుడో జగన్ మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవడానికి సిద్ధమై ఉన్నారన్నారు. చంద్రబాబు స్వార్థ రాజకీయానికి ఒక నిండు ప్రాణం బలైందన్నారు. వారి ఉసురు చంద్రబాబుకు ఎల్లో మీడియాకి టీడీపీ అనుబంధ సంస్థలకు తగులుతుందని చెప్పారు. సచివాలయం వద్ద పింఛన్లు పంపిణీ చేసేటట్లు ఈసీ ఆదేశిస్తే పింఛన్‌దారులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా మంచి నీళ్లు, మజ్జిగ లాంటివి సరఫరా చేసేలా పార్టీ కార్యకర్తలతోపాటూ ఆ గ్రామ సర్పంచ్‌లకు ఆదేశాలు ఇచ్చామన్నారు. అనంతరం చేరెడ్డి పెద్దిరెడ్డి నివాసంలో కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. మద్దిపూడి తూర్పుబజారులో గొంటు వెంకటేశ్వరరెడ్డి భార్య సుబ్బులు అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబ సభ్యులను మంత్రి పరామర్శించారు. మంత్రి వెంట ఎంపీపీ వాకా వెంకటరెడ్డి, పార్టీ నాయకులు బోగసముద్రం భాస్కర్‌రెడ్డి, మాకినేని సుధారాణి వెంకట్రావు, దొద్దాల మల్లికార్జునరావు, పూనూరి సంజీవరెడ్డి, బోద రమణారెడ్డి, బీవీభాస్కర్ రెడ్డి, మాచేపల్లి నాగయ్య, ఇనుకొల్లు పిచ్చిరెడ్డి, ఇనుకొల్లు సుబ్బారెడ్డి, మొల్లల శివరామిరెడ్డి, సర్పంచ్ భాస్కర్, చేరెడ్డి పెద్దిరెడ్డి, చేరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, గొంటు శివారెడ్డి, ఎస్‌కే నాసర్‌వలి కే ఇజ్రాయిల్, గురిజాల యోబు, టీ రమేష్, కే సాల్మన్, అలికేపల్లి కోటేశ్వరరావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ఉన్నారు.


కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్న మంత్రి ఆదిమూలపు సురేష్

పథకాలను గుర్తు చేస్తూ.. అభివృద్ధికి భరోసానిస్తూ..


ఇంటింటి ప్రచారం చేస్తున్న మంత్రి మేరుగు నాగార్జున

- చీమకుర్తి పట్టణంలో ప్రచారంలో దూసుకుపోతున్న మంత్రి మేరుగు నాగార్జున

చీమకుర్తి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందాయా..? అంటూ ఆరా తీస్తూ.. పథకాలను లబ్ధిదారులకు గుర్తుచేస్తూ సంతనూతలపాడు ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని వైఎస్సార్ సీపీ అభ్యర్థి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి మేరుగు నాగార్జున ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. చీమకుర్తి పట్టణంలోని 15, 16 వార్డుల్లో మంగళవారం స్థానిక కౌన్సిలర్లు మాజీ మున్సిపల్ చైర్మన్ చల్లా అంకులు, ఆముదాలపల్లి ప్రమీల, మేకల సులోచన ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మేరుగు నాగార్జున మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. తనను గెలిపిస్తే నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని, స్థానిక ప్రజలకు అండగా ఉంటాననే భరోసా కల్పించారు. ప్రస్తుతం వస్తున్న సంక్షేమ పథకాలు రానున్న మరో ఐదేళ్ల పాటు అందాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రెండోసారి ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సీఎం వలన కలిగిన మేలు, ప్రయోజనాలను వచ్చే ఎన్నికల్లో గుర్తుపెట్టుకొని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. పార్టీ గుర్తుతో ఉన్న కరపత్రాలను అందిస్తూ ఓటర్లను ఆకట్టుకోవడంలో మంత్రి మేరుగు నాగార్జున చేస్తున్న ప్రచారం పార్టీ గెలుపుపై ధీమాను పెంచుతోందని నాయకులు, కార్యకర్తలు పేర్కొంటున్నారు. ఎన్నికల ప్రచారంలో మంత్రి వెంట పార్టీ పట్టణ కన్వీనర్ క్రిష్టిపాటి శేఖరరెడ్డి, కౌన్సిలర్లు పాటిబండ్ల గంగయ్య, గంగిరెడ్డి సుందర రామిరెడ్డి, తప్పెట బాబూరావు, ఎంపీటీసీ చిన్నపురెడ్డి వెంకటరెడ్డి, ఆముదాలపల్లి రామబ్రహ్మం, మొగిలిశెట్టి వెంకటేశ్వర్లు, పాలడుగు సుబ్బారావు, స్థానికులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

భూగర్భ జలాలు పెరిగేలా చర్యలు

- 'డ్వామా' సమీక్షలో కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్



డ్వామా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్ కుమార్

ఒంగోలు టౌన్: భూగర్భ నీటి మట్టం పెంచేలా వాటర్ షెడ్ బృందాలు క్షేత్రస్థాయి పరిస్థితిపై నివేదికలు ఇవ్వాలని కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. 2024–25 ఆర్థిక సంవత్సరంలో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం కింద చేపట్టవలసిన పనులపై మంగళవారం డ్వామా కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. గత సంవత్సరం చేపట్టిన ఉపాధి పనులను, కల్పించిన ఉపాధి దినాల గురించి ఆయన ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. నివేదికల ఆధారంగా జిల్లాలో భూగర్భ జలాలను పెంచేందుకు అవసరమైన పనులను చేపట్టాలని డ్వామా అధికారులకు సూచించారు. ఉపాధి పనులను చేయడంలోనూ, కూలీలను సమీకరించడంలోనూ విఫలమయ్యారంటూ మద్దిపూడి, దొనకొండ, పీసీపల్లి, హనుమంతునిపాడు మండలాలకు చెందిన ఏపీఓలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం 60 శాతం నీటి నిల్వ, భూగర్భ నీటిమట్టం పెరిగేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎండలు మండిపోతున్న నేపథ్యంలో ఉపాధి హామీ కూలీలకు ఇబ్బంది కలగకుండా తాగునీరు, నీడ కోసం షెడ్లు ఏర్పాటు చేయాలన్నారు. ఏపీఓలు కచ్చితంగా ఉపాధి హామీ పనులను రోజూ పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. కూలీలతో ఉదయం, సాయంత్రం వేళల్లో మాత్రమే పనులు చేయించాలని చెప్పారు. కేవలం పూడికతీత పనులే కాకుండా అమృత సరోవర్, పొలాల్లో ఇంకుడు గుంతలు, కాలువ గట్లపై మొక్కలు నాటడం, హార్టీకల్చర్ ప్లాంటేషన్, అవెన్యూ ప్లాంటేషన్ తదితర పనులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. 2023–24 ఆర్థిక సంవత్సరంలో లేబర్ బడ్జెట్ లక్ష్యంలో 97 శాతం సాధించినట్లు డ్వామా పీడీ అర్జున్‌రావు వివరించారు. సమావేశంలో విజిలెన్స్ ఆఫీసర్ రూనీ, అదనపు ప్రాజెక్టు డైరెక్టర్(వాటర్ షెడ్) వందర్‌మాన్, ఏఓ విజయలక్ష్మి, ఏపీడీలు, ఏపీఓలు, ఈసీలు పాల్గొన్నారు.

అట్లుంటది మరి.. మేడంతోని..!



టీడీపీ కార్యాలయానికి ఏర్పాటు చేసిన భారీ ఫ్లెక్సీ



మార్కాపురం రోడ్డులో బీజేపీ కార్యాయంపై ఫ్లెక్సీ



వైపాలెం బస్టాండ్‌లో జెండా పోల్‌పై టీడీపీ సింబల్

- వివాదాస్పదంగా యర్రగొండపాలెం ఆర్వో శ్రీలేఖ వ్యవహార శైలి
- వైఎస్సార్ సీపీ జెండాలు, పోస్టర్లు, బ్యానర్లు తొలగించడంలో అత్యుత్సాహం
- టీడీపీ కూటమి ఎన్నికల కోడ్ ఉల్లంఘనపై ఫిర్యాదు చేసిన పట్టించుకోని వైనం

యర్రగొండపాలెం: వైపాలెం నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి శ్రీలేఖ వ్యవహార శైలిపై పెద్ద ఎత్తున విమర్శలు వినిపిస్తున్నాయి. టీడీపీ జెండాలు ఎగురుతున్నా, ఆ పార్టీకి చెందిన భారీ ఫ్లెక్సీలు వేలాడుతున్నా కనీసమాత్రమైనా స్పందించని ఆమె.. వైఎస్సార్ సీపీకి సంబంధించి చిన్న పోస్టర్ కనిపించినా తొలగించేందుకు అత్యుత్సాహం చూపుతున్నారు. ఎక్కడైనా గోడలపై వైఎస్సార్ సీపీ కరపత్రాలు అంటించి ఉంటే కసితీరా ముక్కలు, ముక్కలుగా చించి వేయిస్తున్నారామె. ఎన్నికల కోడ్ ఉల్లఘించినవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, అటువంటి సమాచారం ఇవ్వాలని ప్రకటనలు ఇస్తున్న ఆమె.. టీడీపీ, బీజేపీ, బీవైఎస్ పార్టీ జెండాలు, ఫ్లెక్సీలు యథేచ్ఛగా వేలాడుతున్నాయని సమాచారం ఇచ్చినా స్పందన శూన్యం. స్థానిక ఆర్‌అండ్‌బీ బంగ్లా రోడ్డులో టీడీపీ పార్టీ కార్యాలయానికి భారీ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారని, త్రిపురాంతకం రోడ్డులో బీవైఎస్ పార్టీ జెండాలు ఎగురుతున్నాయని గత నెల 25వ తేదీన సాక్షిలో కథనం ప్రచురించినప్పటికీ ఆమె స్పందించలేదు. పట్టణానికి కిలోమీటరు దూరంలో ఉన్న బీవైఎస్ పార్టీ జెండాలు తీయించారు. ఎన్నికల కమిషన్ నిబంధనలకు విరుద్ధంగా టీడీపీ కార్యాలయానికి ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని అలాగే వదిలేశారు. పట్టణంలోని మార్కాపురం రోడ్డులో ఉన్న బీజేపీ కార్యాలయం ఫ్లెక్సీని కూడా తీయించలేదు. కొలుకుల రోడ్డులో వైఎస్సార్ సీపీ కార్యాలయం బోర్డును మాత్రం ఆగమేఘాలపై తొలగించారు. నీళ్లు తోలే వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొనే ప్రతి కార్యక్రమంపై ఆర్వో గట్టి నిఘా ఉంచారు. ప్రత్యేక స్క్వాడ్‌ను కూడా ఏర్పాటు చేశారు. గత నెల 30వ తేదీన టీడీపీ ఎంపీ అభ్యర్థి మాగుంట ఇక్కడి బంగ్లా రోడ్డులో ర్యాలీ నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా దాదాపు 20 కార్లతో కూడిన కాన్వాయ్ అనుసరిస్తున్నా నిలువరించే ప్రయత్నం చేయలేదు. గత నెల 26వ తేదీన వైపాలెం మండలంలోని వాదంపల్లెలో అనుమతి లేకుండా టీడీపీలో చేరికల కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గత నెల 28న పెద్దదోర్నాల మండలంలోని హసనాబాద్‌లో డోర్ టూ డోర్ పర్మిషన్ తీసుకున్న టీడీపీ అభ్యర్థి బహిరంగంగా పార్టీ సమావేశం ఏర్పాటు చేశారు. టీడీపీ నేతలు యథేచ్ఛగా ×కోడ్× ఉల్లంఘిస్తున్నా మౌనందాల్చడం, వైఎస్సార్ సీపీ కార్యక్రమాల విషయంలో మరోలా వ్యవహరించడంపై నియోజకవర్గంలో పెద్ద ఎత్తున చర్చ నడుస్తోంది.

కుట్రల కూటమికి తప్పదు ఓటమి

- రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయం తథ్యం
- వలంటీర్ల సేవలు మళ్లీ కొనసాగుతాయి
- ఎన్నికల ప్రచారంలో వైఎస్సార్ సీపీ కనిగిరి అభ్యర్థి దద్దాల నారాయణ



దద్దాలకు స్వాగతం పలుకుతున్న వృద్ధులు, వైఎస్సార్ సీపీ శ్రేణులు

పీసీపల్లి: ఏపీలో మళ్లీ కొనసాగేది వైఎస్సార్ సీపీ ప్రభుత్వమే కనిగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి దద్దాల నారాయణ పేర్కొన్నారు. మంగళవారం పీసీపల్లి మండల పరిధిలోని చౌటగోగులపల్లి, రామాపురం, గుదేవారిపాలెం, వెంగళాపురం, నేరేడుపల్లి, పోతవరం గ్రామాల్లో సర్పంచ్‌లు వెంకట్రావ్, నజీర్‌బాషా, కోఆప్షన్ సభ్యులు కరీమ్ బాయ్, మాజీ సర్పంచ్ డిల్లీ రెడ్డి, కరీమ్ బాయ్, పుల్లారెడ్డి, యర్రంరెడ్డి మోహన్ రెడ్డి, రేగుల బాలయ్య, శీలం సుదర్శనంతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దద్దాలకు ఆయా గ్రామాల నాయకులు ఘన స్వాగతం పలికారు. ఇంటింటి ప్రచారంలో దద్దాల ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలుకరిస్తూ సంక్షేమ లబ్ధిని వివరించారు. ప్రజలనుద్దేశించి ఆయన మాట్లాడుతూ.. అధికారం కోసం కుట్రలు పన్నుతున్న టీడీపీ కూటమికి ఓటమి తప్పదని చెప్పారు. పలువురు వృద్ధులు దద్దాలను కలిసి వలంటీర్ల సేవలు నిలిచిపోవడంపై ఆందోళన వ్యక్తం చేయగా వారికి భరోసా ఇచ్చారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే వలంటీర్లు మళ్లీ వస్తారని, సంక్షేమ పథకాలు కొనసాగుతాయని వృద్ధులతో అన్నారు. వృద్ధులు, దివ్యాంగులకు పింఛను అందకుండా ప్రతిపక్షాలు కుట్రలు చేయడం సిగ్గుమాలిన చర్య అని దుయ్యబట్టారు. కార్యక్రమంలో పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి, చింతలచెరువు సూర్యనారాయణరెడ్డి, పిచ్చిరెడ్డి, పరిమి వెంకటేశ్వర్లు, కనిగిరి జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి, మండల కన్వీనర్ బొర్రారెడ్డి, ఎంపీపీ అత్యాల జవన్య, జెడ్పీటీసీ లక్ష్మీకాంతం ఓకేరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీల సంక్షేమానికి సీఎం జగన్ కృషి

- రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ షంషేర్ ఆలీబేగ్



వివరాలు వెల్లడిస్తున్న షంషేర్ ఆలీబేగ్

మార్కాపురం: రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇచ్చిందని మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ మీర్జా షంషేర్ ఆలీబేగ్ పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం ఆయన మార్కాపురంలోని తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. జిల్లాలో ఈ ఆర్థిక సంవత్సరంలో జగనన్న విద్యా దీవెన కింద 3,242 మంది విద్యార్థులకు 1,94,38,850 రూపాయలను తల్లుల ఖాతాలకు జమ చేసినట్లు వెల్లడించారు. జగనన్న వసతి దీవెన కింద 3,152 మంది విద్యార్థులకు 3.01 కోట్ల రూపాయలను వారి తల్లుల ఖాతాల్లో ప్రభుత్వం జమ చేసిందని తెలిపారు. జిల్లాలో షాదీఖానాల నిర్మాణాలకు కూడా వైఎస్ జగన్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇచ్చినట్లు చెప్పారు. ఒంగోలులో షాదీఖానా నిర్మాణానికి 2.50 కోట్ల రూపాయలు, మార్కాపురంలో 2 కోట్ల రూపాయలు, యర్రగొండపాలెం షాదీఖానా నిర్మాణానికి 35 లక్షల రూపాయలు మంజూరు చేశారని వివరించారు. వీటిలో ఒంగోలు, యర్రగొండపాలెం షాదీఖానా నిర్మాణాలు పూర్తయ్యాయని తెలిపారు. జిల్లాలో 2020–21 ఆర్థిక సంవత్సరంలో 31 చర్చిలు మంజూరు చేసి పూర్తి చేశారని చెప్పారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని సంతమాగులూరులో కమ్యూనిటీ హాలు నిర్మాణానికి రూ.50 లక్షలు, సీఎస్‌పురం మండలం అరివేముల కమ్యూనిటీ హాలు నిర్మాణానికి 12 లక్షల రూపాయలు మంజూరు చేశామన్నారు. పాస్టర్ల గౌరవ వేతనంలో ఫేజ్ 1 కింద 423 మంది, ఫేజ్ 2 కింద 178 మంది మొత్తం 601 మంది పాస్టర్లకు ఒక్కొక్కరికి నెలకు రూ.5 వేల చొప్పున గౌరవ వేతనాన్ని వారి ఖాతాలకు జమ చేసినట్లు తెలిపారు. కోవిడ్ సమయంలో 2,495 మంది పాస్టర్లకు రూ.5 వేలు గౌరవ వేతనం అందించిన విషయాన్ని గుర్తు చేశారు. జిల్లా వ్యాప్తంగా 376 మసీదుల్లో పనిచేస్తున్న ఇమామ్‌లకు ప్రతి నెలా రూ.8 వేలు, మౌజమ్‌లకు రూ.5 వేల చొప్పున 48.88 లక్షల రూపాయలను అందించినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం ఇమామ్‌ల గౌరవ వేతనాన్ని రూ.5 వేల నుంచి రూ.10 వేలకు, మౌజమ్‌ల గౌరవ వేతనాన్ని రూ.3 వేల నుంచి రూ.5 వేలకు పెంచినట్లు తెలిపారు. కోవిడ్ సమయంలో 218 మంది ఇమామ్, మౌజమ్‌లకు ప్రభుత్వం గౌరవ వేతనంగా రూ.10.90 లక్షలు చెల్లించిన విషయాన్ని గుర్తు చేశారు. నేషనల్ ప్రీమెట్రిక్ స్కాలర్‌షిప్ కింద 1421 మంది, పోస్టు మెట్రిక్ స్కాలర్‌షిప్ కింద 2070 మంది, మెరిట్ కం మీన్స్ స్కాలర్‌షిప్ కింద 296 మంది, హజరత్ బేగం స్కాలర్‌షిప్ కింద 170 మందిని అర్హులుగా గుర్తించినట్లు వివరించారు. మైనార్టీల సంక్షేమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారనేందుకు ఈ గణాంకాలే నిదర్శనమని షంషేర్ అలీబేగ్ స్పష్టం చేశారు.

రూ.2.35 కోట్ల నగదు, వస్తువులు

తనిఖీల్లో స్వాధీనం

- ఎస్పీ పి పరమేశ్వరరెడ్డి



పెరల్ డిస్టిలరీ వద్ద చెక్‌పోస్టును పరిశీలిస్తున్న ఎస్పీ పరమేశ్వరరెడ్డి

సింగరాయకొండ (కొండపి): సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ ఆదేశాలతో జిల్లా సరిహద్దుల్లో 18 చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ పీ పరమేశ్వరరెడ్డి తెలిపారు. సింగరాయకొండ మండల పరిధిలోని పెరల్ డిస్టిలరీ కంపెనీ సమీపంలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును మంగళవారం మధ్యాహ్నం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ చెక్‌పోస్టుల తనిఖీల్లో ఇప్పటి వరకు రూ.2.35 కోట్ల విలువైన నగదు, బంగారం, మద్యం వంటివి స్వాధీనం చేసుకున్నామన్నారు. ప్రతి చెక్‌పోస్టు వద్ద సీసీ కెమెరా, కమ్యూనికేషన్ వ్యవస్థను ఏర్పాటు చేశామని, ఇన్‌చార్జిగా అధికారిని నియమించి మూడు షిఫ్టులుగా సిబ్బందిని ఏర్పాటు చేశామన్నారు. అంతేకాక ప్రజలకు కూడా అధిక మొత్తంలో నగదు, బంగారు వస్తువులు తీసుకు రావద్దని సూచనలు ఇచ్చామన్నారు. చెక్‌పోస్టుల వద్ద తనిఖీలకు ప్రజలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎన్నికలు సజావుగా జరగాలన్నదే ప్రధాన ఉద్దేశమని ఆయన వివరించారు.

ఎస్సై కార్యాలయం తనిఖీ

సింగరాయకొండ పోలీస్‌స్టేషన్‌ను ఎస్పీ పరమేశ్వరరెడ్డి తనిఖీ చేశారు. స్టేషన్‌లోని జైలు గదులను పరిశీలించి కార్యాలయ రికార్డులను తనిఖీ చేశారు. స్టేషన్ ఆవరణలో ప్రమాదాల కారణంగా తీసుకుని వచ్చిన వాహనాలను పరిశీలించి సిబ్బందికి తగిన సూచనలు ఇచ్చారు. అడిషనల్ ఎస్పీ కే నాగేశ్వరరావు, అడిషనల్ ఎస్పీ ఏఆర్ ఎంఎస్ఎస్ అశోక్ బాబు, ఒంగోలు డీఎస్పీ కిషోర్‌బాబు, సీఐ దాచేపల్లి రంగనాథ్, ఎస్సై టీ శ్రీరామ్, ఏ నాగేశ్వరరావు, ఏఎస్సై షేక్ మహబూబ్‌బాషా పాల్గొన్నారు.

యాదవుల పక్షపాతి జగనన్న



మాట్లాడుతున్న తాటిపర్తి చంద్రశేఖర్

యర్రగొండపాలెం: యాదవ సామాజిక వర్గం అంచెలంచెలుగా ఎదిగేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బాటలు వేశారని, జరగబోయే ఎన్నికల్లో జిల్లా నుంచి రెండు నియోజకవర్గాలను యాదవులకు కేటాయించారని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం స్థానిక వైష్ణవి గార్డెన్స్‌లో సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ మూడమంచు బాలగురవయ్య అధ్యక్షతన జరిగిన నియోజకవర్గ స్థాయి యాదవ ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. బీసీలంటే బ్యాక్ వర్డ్ క్యాస్ట్ కాదని, దేశానికే వెన్నెముకలాంటివారని, గతంలో ఎన్నడూ లేని విధంగా ఆర్థికంగా తాము స్వయం శక్తిగా ఎదిగేందుకు యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేసింది తమ ప్రభుత్వమేనని, రాష్ట్రంలో 14 మంది కార్పొరేటర్లు, 21 మంది ఏఎంసీ చైర్మన్లు, 1564 మంది జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, రెండు మేయర్ పదవులు జగనన్న కేటాయించి యాదవులను రాజకీయంగా ముందుకు తీసుకెళ్లారని గుర్తు చేశారు. ఇటువంటి అవకాశాలను మరిన్ని అందిపుచ్చుకోవాలంటే తిరిగి జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో చంద్రబాబు యాదవులను ఓటు బ్యాంకుగా వాడుకొని వదలేసిన దుర్మార్గుడని, ఇప్పుడు ఏదో చేస్తానని మొసలి కన్నీరు కార్చుతున్నాడని విమర్శించారు.

రాష్ట్రంలోనూ దుష్టచతుష్టయ పాత్రలు

ఎడ్యుకేషన్ ఇన్‌ఫ్రా డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ యనమాల నాగార్జున యాదవ్ మాట్లాడుతూ కౌరవ సామ్రాజ్యంలో దుర్యోధనుడు, దుశ్శాసనుడు, కర్ణుడు, కంసుడు అనే దుష్ట చతుష్టయం ఉండేవారని, ఇప్పుడు రాష్ట్రంలో కూడా చంద్రబాబు, పవన్ కల్యాణ్, రామోజీరావు, బీజేపీ అనే దుష్టచతుష్టయంలు ఉన్నారని చెప్పారు. ఇటువంటి వారు ఎంతమంది వచ్చినా జగన్‌మోహన్ రెడ్డికి కురుక్షేత్రంలో అర్జునుడిలా గెలుపు సునయాసంగా ఉంటుందని చెప్పారు. రాష్ట్రంలో ఉన్న 175 అసెంబ్లీ స్థానాల్లో వైఎస్సార్ సీపీ విజయం సాధిస్తుందని, అందుకు యాదవులందరూ సహకరించాలని, అప్పుడే రాష్ట్రం నుంచి దుష్టచతుష్టయాన్ని తరిమి కొట్టగలిగే వారమవుతామని పేర్కొన్నారు. ఆత్మీయ సమ్మేళనంలో నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు వెన్నా హనుమారెడ్డి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర బీసీ విభాగం జోన్–5 ఇన్‌చార్జి బోట్ల రామారావు యాదవ్, వివిధ విభాగాల యాదవ సంఘ నాయకులు, ప్రజాప్రతినిధులు రాచగొర్ల పిచ్చయ్య, గుమ్మా ఎల్లేష్, ఒంటేరు నాగేశ్వరరావు, తోకల ఆవులయ్య, మేకల వెంకటేశ్వర్లు, దొమకాల వెంకటేశ్వర్లు, పంది గంగరాజు, గడ్డం సుబ్బయ్య, పంది నాగేశ్వరరావు, పోటు గంగయ్య, మూడమంచు రాజారావు, బత్తుల కాశయ్య, రాగాల వెంకటయ్య, అంగిరేకుల ఆదినారాయణ, బడిగొడుగుల మన్నేయ్య, ఎద్దు తిరుపతిరావు, మువ్వ ఐలయ్య, పొన్నబోయిన నాసరయ్య, సంపతి వెంకటరాములు, కొల్లపాటి ఆంజనేయులు, పొన్నెబోయిన వెంకటనారాయణ, గుమ్మా చిన్న వీరయ్య, నాలి రజిని, ఒంటేరు రాజయ్య, మురారి గాలెయ్య, మాలాది పెద్ద అబ్బయ్య, పెద్దకోట పెద్ద పోలయ్య, కంచర్ల దినేష్, బాలఏగయ్య పాల్గొన్నారు.

చంద్రబాబువి హామీలు కాదు.. డ్రామాలు

- ఎన్నికలు ముగిసే వరకు పచ్చి అబద్ధాలు చెబుతాడు
- ప్రజలందరికీ అండ.. వైఎస్సార్ సీపీ జెండా
- ఎన్నికల ప్రచారంలో ఆ పార్టీ దర్శి అభ్యర్థి బూచేపల్లి శివప్రసాదరెడ్డి
- అభివృద్ధిని చూసి ఓటేయాలని ప్రజలకు విజ్ఞప్తి



కార్యకర్తలతో కలిసి గ్రామంలో ప్రచారం చేస్తున్న శివప్రసాద్‌రెడ్డి

కురిచేడు: చంద్రబాబు హామీలన్నీ ఎన్నికల వరకేనని, 14 ఏళ్లు అధికారంలో ఉన్న ఆయన ఏ ఒక్క హామీనీ సక్రమంగా అమలు చేయలేదని వైఎస్సార్ సీపీ దర్శి అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి విమర్శించారు. మన ఊరికి మన శివన్న కార్యక్రమంలో భాగంగా మండలంలోని పడమరకాశీపురం, రామాంజనేయ కాలనీ, నాంచారపురం, ప్రతిజ్ఞాపురి కాలనీ, ముష్ట గంగవరం గ్రామాల్లో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, సతీమణి నందినితో కలిసి పర్యటించారు. వీరికి ఆయా గ్రామాల్లో ప్రజలు హారతులిచ్చి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల వేళ ప్రజలకు హామీలిచ్చి గద్దెనెక్కిన తర్వాత మరిచిపోయిన 'గజిని' చంద్రబాబు అని ధ్వజమెత్తారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలే కాకుండా, ఇవ్వని హామీలను సైతం అమలు చేసి ప్రజలకు మేలు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిదని కొనియాడారు. గడిచిన 20 ఏళ్లుగా బూచేపల్లి కుటుంబం ప్రజాసేవకే అంకితమైందని, మీ కుటుంబ సభ్యుడిగా భావించి రానున్న ఎన్నికల్లో ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. వైఎస్సార్ హయాంలో అప్పటి దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి సుబ్బారెడ్డి.. అడవి బిడ్డలకు నివాస స్థలం, సాగు భూములు అందించిన విషయాన్ని గుర్తుచేశారు. రామాంజనేయకాలనీ ప్రజల దాహార్తి తీర్చేందుకు మంజూరైన ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణానికి అటవీశాఖ అనుమతి రావాల్సి ఉందన్నారు. సీఎం వైఎస్ జగన్ పాలనలో ప్రజలకు అందిన సంక్షేమ లబ్ధిని వివరించారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ ఎస్ఎం బాషా, పడమరకాశీపురం, కురిచేడు, కల్లూరు సర్పంచ్‌లు సాదం రాజేశ్వరి, నక్కా రామకృష్ణ, కేసనపల్లి కృష్ణయ్య, జెడ్పీటీసీ నుసుం వెంకటనాగిరెడ్డి, వైఎస్సార్ సీపీ సాంస్కృతిక విభాగం జిల్లా కన్వీనర్ షేక్.సైదా, సాదం నాసరయ్య, పోలెబోయిన పెద్ద పెద్దయ్య, ఎస్.చిన్న వెంకటసుబ్బయ్య, గడ్డం ఎల్లయ్య,యం రాజయ్య, సాదం శ్రీను, ఎల్లయ్య, ఎం.కిరణ్‌బాబు, పి.ప్రభుదాసు, పి.దేవసహాయం, పి.సామేలు, కె.హేమంతకుమార్‌రెడ్డి, ఆవులమంద ఎంపీటీసీ పునుగుపాటి పార్వతి, పెద్దయ్య, లింగయ్య, బీసీ ఎర్రయ్య, మువ్వా మునలయ్య,పులిమి పెద్ద ఆంజనేయులు, నక్కా నాగయ్య, పల్లె బాబు, కటికల ఏసోబు, బొజ్జా శ్రీను, చలంచర్ల శ్రీను, గద్దె వెంకట నారాయణ, పి.కోటేశ్వరరావు, దేవినేని వీరాంజనేయులు, టి. వెంకటేశ్వర్లు, జి.బాలకోటయ్య, వెంకటేశ్వర్లు, నారు శ్రీనివాసులరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ మేరువ సుబ్బారెడ్డి, కురిచేడు ఎంపీటీసీ కానాల శివారెడ్డి, మాజీ సొసైటీ ప్రెసిడెంట్లు మర్రి సుబ్రహ్మణ్యం, గోగులమూడి లింగారెడ్డి, మేరువ పిచ్చిరెడ్డి, ఊట్ల వెంకటేశ్వర్లు, పాతకోట వెంకటరెడ్డి, వీరగంధం కోటయ్య, నుసుం ప్రతాపరెడ్డి, నుసుం సుబ్బారెడ్డి, బత్తుల చిన సుబ్బయ్య, వేమా చిన్న వెంకటేశ్వర్లు, పుల్లారెడ్డి, వెంకటరమణ, జక్రయ్య, రమేష్, నరసింహ, కృష్ణ, కొండయ్య

ఏసీబీ వలలో టంగుటూరు ఎస్ఐ

- ఓ కేసు విషయంలో బాధితుల నుంచి రూ.లక్ష డిమాండ్
- నగదు తీసుకుంటుండగా పట్టుకున్న ఏసీబీ అధికారులు



పట్టుబడిన ఎస్ఐ నాగేశ్వరరావు

టంగుటూరు: అక్రమార్కులకు వత్తాసు పలికిన ఎస్ఐ చివరకు ఏసీబీ అధికారులకు చిక్కాడు. వివరాల్లోకి వెళ్తే.. టంగుటూరు మండలం కాకుటూరివారిపాలెంలో బ్యారస్ అక్రమంగా నిర్మిస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని ఆ గ్రామ సర్పంచ్ కొమ్మినేని రమణమ్మ కుమారులు శ్రీనివాసులు, వెంకట్రావు ఇటీవల టంగుటూరు ఎస్ఐ నాగేశ్వరరావుకు ఫిర్యాదు చేశారు. సర్పంచ్ కుమారులు తనను బెదిరిస్తున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని బ్యారస్ నిర్మిస్తున్న వ్యక్తి కూడా ఎస్ఐకి ఫిర్యాదు చేశాడు. ఈ క్రమంలో సర్పంచ్ కుమారులు తమపై కేసు నమోదు చేయకుండా 41ఏ కింద నోటీసు ఇచ్చి వదిలేయాలని, అందుకుగాను రూ.లక్ష ఇస్తామని మధ్యవర్తుల ద్వారా ఎస్ఐతో ఒప్పందం కుదుర్చుకున్నారు. ఆ మేరకు గత నెల 29న మేదరమెట్ల వద్ద ఓ హోటల్‌లో ముందుగా రూ.30 వేలు అడ్వాన్స్‌గా తీసుకున్నాడు. మిగిలిన నగదు ఇవ్వడం ఇష్టంలేని సర్పంచ్ కుటుంబ సభ్యులు ఈ నెల 1న ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. ఏసీబీ డీఎస్పీ శ్రీనివాసరావు సూచనలతో కొమ్మినేని శ్రీనివాసరావు టంగుటూరులోని చెల్లమ్మతోటలో ఎస్ఐ ఉంటున్న ఇంటి వద్దకు చేరుకుని బయట వేచి ఉన్నాడు. ఎస్ఐ తన కారులో వచ్చి నగదు తీసుకున్నాడు. అప్పటికే అక్కడ మాటువేసి ఉన్న ఏసీబీ అధికారులు ఎస్ఐని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వెంటనే అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు.

'ఒంగోలు గిత్తల' కోలాహలం



ఎద్ల పోటీలను ప్రారంభిస్తున్న కమిటీ సభ్యులు



బహుమతులు అందజేస్తున్న నిర్వాహకులు

- ముగిసిన రాష్ట్ర స్థాయి ఎద్ల పందేలు

కొనకనమిట్ల: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వెలుగొండ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ చైర్మన్ సానికొమ్ము తిరుపతిరెడ్డి, మేకలవారిపల్లి రెడ్ల సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న రాష్ట్రస్థాయి ఎద్ల పందేలు ఉత్సాహంగా సాగుతున్నాయి. మంగళవారం ఆరుపండ్ల సైజు విభాగంలో ఎద్ల బలప్రదర్శన పోటీలు వెలుగొండ క్షేత్రంలో కోలాహలంగా జరుగుతున్నాయి. ఎద్ల బండలాగుడు పోటీలను ఆలయ కమిటీ చైర్మన్ సానికొమ్ము తిరుపతిరెడ్డి, మేకలవారిపల్లి రెడ్ల సంఘం సభ్యులు పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రైతులకు పశు సంపద అంటే ఎనలేని ఇష్టమని, ఒంగోలు జాతి గిత్తల ఖ్యాతిని మరింత పెంచాల్సిన అవసరం ఉందన్నారు. శ్రీవారి రథోత్సవం కావడంతో ఎద్ల బల ప్రదర్శన పోటీలు చూసేందుకు ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఆరు పండ్ల విభాగంలో 6 జతల ఎద్లు తలపడ్డాయి. బండలాగుడు ప్రదర్శనలో నువ్వా, నేనా అన్న రీతిలో ఎద్ల జతలు బండ లాగడంతో చూడటానికి జనం ఎగబడ్డారు. గెలుపొందిన ఎద్ల యజమానులకు బహుమతులు అందజేశారు. న్యాయ నిర్ణేతలుగా వెంకటరామిరెడ్డి, ఎల్ఐసీ వెంకటరెడ్డి, ఆదిరెడ్డి, బ్రహ్మారెడ్డి వ్యవహరించారు. ఎద్ల పందేలను తిలకించటానికి, తిరునాళ్లకు వచ్చిన భక్తులకు సామాజిక అన్నదాన సత్రాల్లో భోజన వసతి కల్పించారు.